

TGTEL/25/A2394

# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 03 | సంచిక: 34 | హైదరాబాద్ | గురువారం | 23-07-2026 | పేజీలు: 08


## పార్లమెంట్‌లో మాట్లాడనివ్వడం లేదు

**కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ**
**పార్లమెంట్‌ను అప్రజాస్వామికంగా నడుపుతున్నారని విమర్శలు**
**విద్యార్థులపై లాఠీఛార్జిని ఖండించిన ప్రియాంక, ఖర్గే..**
**ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్నారని ఆరోపణ**
**నల్ల దుస్తుల్లో పార్లమెంట్‌కు హాజరైన విపక్ష ఎంపీలు..**
**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్**
**విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్ష సభ్యులకు మాట్లాడే అవకాశం కల్పించడం లేదని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ వాద్రా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు మిగతా 2లో..

## అత్యవసర విచారణ కుదరదు

**సీజేపీ చలో సంసద్ లాఠీఛార్జి కేసు**
**అత్యవసర విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణ**
**పోలీసు చర్యపై దాఖలైన పిటిషన్‌ను వెంటనే విచారించబోమన్న ధర్మాసనం**
**కోర్టు సమయాన్ని వృథా చేయొద్దంటూ పిటిషనర్‌కు సీజేఐ సూచన**
**లాఠీఛార్జిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు కోరిన పిటిషనర్**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన చలో సంసద్ ఆందోళన సందర్భంగా నిరసనకారులపై పోలీసులు చేపట్టిన చర్యలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు మిగతా 2లో..

## నీట్ రద్దుతోనే సమస్యకు పరిష్కారం

**తమిళనాడు సీఎం విజయ్ తీవ్ర వ్యాఖ్యలు**
**ఢిల్లీలో విపక్ష నేతల అరెస్ట్‌పై నిరసన జ్వాలలు**
**నీట్‌ను వెంటనే రద్దు చేయాలని విజయ్ డిమాండ్**
**విద్యార్థుల, ప్రజల మనోభావాలను గౌరవించాలని హితవు**
**రాహుల్ గాంధీ అరెస్ట్‌ను తీవ్రంగా ఖండించిన విజయ్**
**ఢిల్లీ ఆందోళనలకు టీవీకే పార్టీ సంపూర్ణ మద్దతు**
**వైద్య విద్యను 'రాష్ట్ర జాబితా'లోకి మార్చడమే పరిష్కారం**
**విద్యా విధానంపై తమిళనాడు సీఎం కీలక ప్రతిపాదనలు**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తున్న నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పరీక్షల నిర్వహణలో జరుగుతున్న అక్రమాల వల్ల దేశంలోని లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి విద్యార్థులు, ప్రజల మనోభావాలను గౌరవించాలని, నీట్ పరీక్షను శాశ్వతంగా రద్దు చేయడమే ఈ సమస్యకు ఏకైక మార్గమని స్పష్టం చేశారు.

నీట్ అక్రమాలకు నిరసనగా దేశ రాజధాని ఢిల్లీలో నిరసన చేపట్టిన మిగతా 2లో..

# నన్ను దెబ్బ తీసేందుకు కుట్ర

**బీఆర్ఎస్, బీజేపీలపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**
**కొడంగల్‌లో నన్ను రాజకీయంగా దెబ్బతీసేందుకు కుట్రలు**
**రాష్ట్ర ప్రజలే కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు**
**రాష్ట్ర స్థాయి దృష్టి మళ్లించేందుకే ఇక్కడ పొగబెడుతున్నారు**
**కాంగ్రెస్ సానుభూతిపరుల ఓట్ల తొలగింపునకు కుట్రలు**
**అప్రమత్తంగా ఉండాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి**
**భవిష్యత్తు రాజకీయం మహిళలదే**
**స్థానిక సంస్థల నుంచి చట్టసభల వరకు పెరగనున్న ఆధిపత్యం**
**పురుషులు బాధ్యతగా పనిచేయకపోతే ఇళ్లకే పరిమితం**
**రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్‌పై నిరసన ర్యాలీ**
**అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రేవంత్ పాదయాత్ర**



**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీల వైఖరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లో తానను రాజకీయంగా దెబ్బతీసేందుకు ఆ రెండు పార్టీలు లోపాయికారీగా ఒక్కటయ్యాయని సంచలన ఆరోపణలు చేశారు. కొడంగల్ పర్యటనలో భాగంగా రెండో రోజు మాట్లాడిన సీఎం, బీఆర్ఎస్, బీజేపీ సిద్ధాంతాలు వేరైనా, తన్ను రాజకీయంగా అనగదొక్కాలనే ప్రధాన లక్ష్యం మాత్రం వారిద్దరికీ ఒక్కటేనని ధ్వజమెత్తారు. ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, విపక్షాల తప్పులను తాను నిలదీస్తున్నందుకే తనపై ఈ తరహా కుట్రలకు తెరలేపారని మండిపడ్డారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం తాను రోజుకు 18 గంటల పాటు నిరంతరం కష్టపడుతున్నా సమయం సరిపోవడం లేదని మిగతా 2లో..




## ట్రాన్స్‌కో డీఈ ఇంట్లో ఏసీబీ దాడులు..

**12 గంటలుగా కొనసాగుతున్న ఏసీబీ సోదాలు**
**భార్య పేరుతో ప్లాట్లు, కమర్షియల్ భవనాలు**
**నగదు, బంగారం, కార్లు స్వాధీనం**
**2019 లంచం కేసు తర్వాత మరోసారి దాడులు**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

హైదరాబాద్‌లోని మాదాపూర్ ప్రాంతంలో ట్రాన్స్‌కో డిప్యూటీ ఇంజనీర్ (డీఈ) ముత్యం వెంకటరమణ నివాసంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు. గత 12 గంటలుగా కొనసాగుతున్న ఈ తనిఖీల్లో రెండు ప్రత్యేక బృందాలు పాల్గొన్నాయి. మొత్తం 9 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు చేపట్టిన అధికారులు, నగదు, కీలక పత్రాలు, బంగారం, వజ్రాభరణాలు, విదేశీ మద్యం బాటిళ్లతో మిగతా 2లో..

## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ డ్రామాలే

**వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందన్న సంజయ్**
**రాహుల్ ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం బీజేపీకే లాభమని వ్యాఖ్య**
**రాష్ట్రంలో ఎరువులు అందక రైతులు అల్లాడుతున్నారని ఆవేదన**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

నీట్ వివాదం, ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆందోళన డ్రామాలకు తెరదీసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం మిగతా 2లో..



## ఉద్రిక్తంగా కాంగ్రెస్ చలో లోక్‌భవన్

**హైదరాబాద్‌లో తీవ్ర ఉద్రిక్తత..**
**పీసీసీ చీఫ్, మంత్రుల అరెస్ట్!**
**ఏఐసీసీ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన జ్వాలలు**
**హైదరాబాద్‌లో 'చలో లోక్‌భవన్' ముట్టడి**
**నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు సంకెళ్లతో ర్యాలీ**
**పాల్గొన్న పీసీసీ అధ్యక్షుడు, మంత్రులు**
**లోక్‌భవన్ సమీపంలో పోలీసుల ఆంక్షలు**
**తీవ్ర తోపులాట: అదనపు బలగాల మోహరింపు**
**నాంపల్లి, పంజాగుట్ట పోలీసు స్టేషన్లకు తరలింపు**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలతో పాటు ఇతర ముఖ్య నేతల అరెస్టును నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఇచ్చిన పిలుపు మేరకు రాజధాని హైదరాబాద్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. కాంగ్రెస్ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్యకర్తలు లోక్‌భవన్‌ను ముట్టడించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఉన్న ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ఈ నిరసన ప్రదర్శన ప్రారంభమైంది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో జరిగిన ఈ ర్యాలీలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, అజారుద్దీన్, మిగతా 2లో..



## మరింత పెరగనున్న విద్యుత్ వినియోగం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**
**హనుమకొండలో కీలక సమీక్ష**
**ఎల్ నినో ప్రతికూల ప్రభావాలు**
**7 వేల మెగావాట్ల అదనపు భారం**
**అయినా తట్టుకున్న డిస్కంలు**
**రాష్ట్రంలో 'పవర్ కట్స్' లేవు**
**తాత్కాలిక అంతరాయాలేనని స్పష్టత**
**వర్షా కాలంలోనూ వేసవిని తలపించిన డిమాండ్**
**16,500 మెగావాట్లకు చేరిన విద్యుత్ వినియోగం**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో 'ఎల్ నినో' వల్ల ఏర్పడిన తీవ్ర ప్రతికూల వాతావరణ పరిస్థితులను, దానివల్ల పెరిగిన విద్యుత్ డిమాండ్‌ను తెలంగాణ విద్యుత్ వ్యవస్థ అత్యంత సమర్థవంతంగా ఎదుర్కొందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. హనుమకొండలోని ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్‌పీడీసీఎల్) ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్ నినో ఎఫెక్ట్ వల్ల ఒకేసారి పడిన 7,000 మెగావాట్ల అదనపు భారాన్ని మిగతా 2లో..



## అత్యవసర విచారణ కుదరదు

**మొదటిపేజీ తరువాయి**

నిరాకరించింది. ఈ అంశాన్ని తక్షణ విచారణకు స్వీకరించాల్సిన అవసరం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం, కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని పిటిషనర్‌కు సూచించింది.

ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. నిరసనకారులపై పోలీసులు లాఠీఛార్జి చేసిన వీడియోలు ఉన్నాయని, వాటిని పరిశీలించాలని కోరగా, మాకు వీడియోలు చూసే సమయం లేదు అని ప్రధాన న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. కోర్టు సమయాన్ని వృథా చేయకుండా, పిటిషనర్ కూడా తన సమయాన్ని అనవసరంగా ఖర్చు చేయవద్దని సూచించారు.

ఈ వ్యవహారంపై అత్యవసర విచారణ కోరుతూ తొలుత దిల్లీ హైకోర్టును ఆశ్రయించగా, అక్కడ కూడా అత్యవసర విచారణకు నిరాకరణ ఎదురైంది. ఈ అంశంలో జోక్యం చేసుకోలేమని హైకోర్టు వ్యాఖ్యానించడంతో పిటిషనర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

చలో సంసద్ ఆందోళన సందర్భంగా జరిగిన లాఠీఛార్జి, బలప్రయోగంపై కోర్టు పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో కోరారు. పోలీసుల చర్యల వల్ల పలువురు నిరసనకారులు గాయపడ్డారని, ఘటనపై నిష్పాక్షిక విచారణ అవసరమని పిటిషనర్ వాదించారు.

కాగా, నీట్ ప్రశ్నపత్రాల లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సమగ్ర సంస్కరణలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీజేపీ దేశ రాజధానిలో *'చలో సంసద్'* కార్యక్రమాన్ని నిర్వహించింది. వేలాది మంది మద్దతుదారులు పార్లమెంట్ వైపు ర్యాలీగా కదిలారు.

పార్లమెంట్ సమీపంలో ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి ముందుకు వెళ్లేందుకు నిరసనకారులు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో బాష్పవాయు గోళాలు ప్రయోగించడంతో పాటు లాఠీఛార్జి చేశారు. ఈ క్రమంలో పలుచోట్ల తోపులాటలు, రాళ్ల దాడులు చోటుచేసుకున్నాయి. ఘటనలో పోలీసులు, నిరసనకారులు గాయపడగా, రక్తసిక్తంగా ఉన్న పలువురి వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

## పార్లమెంట్‌లో మాట్లాడనివ్వడం లేదు

**మొదటిపేజీ తరువాయి**

చేశారు. పార్లమెంట్‌ను అప్రజాస్వామికంగా నడుపుతున్నారని ఆరోపిస్తూ, ప్రజా సమస్యలను లేవనెత్తే ప్రతిపక్ష సభ్యుల గొంతును ప్రభుత్వం అణచివేస్తోందని అన్నారు. రోడ్లపై తమ హక్కుల కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులతోనూ, పార్లమెంట్‌లో ప్రతిపక్ష సభ్యులతోనూ కేంద్ర ప్రభుత్వం ఒకే విధమైన వైఖరిని అవలంబిస్తోందని మండిపడ్డారు.

పార్లమెంట్ ఆవరణలో మీడియాతో మాట్లాడిన ప్రియాంకా గాంధీ.. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థులకు సంఘీభావం తెలిపినందుకు తమను కూడా పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి తరలించారని ఆరోపించారు. తమపై ఎలాంటి చర్యలు తీసుకున్నా ఎదుర్కొంటామని, అయితే విద్యార్థుల హక్కులను కాలరాయడం, వారి న్యాయమైన డిమాండ్లను పట్టించుకోకపోవడం ఏమాత్రం సమర్థనీయం కాదని వ్యాఖ్యానించారు.

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ప్రస్తుతం దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం కాకుండా నియంతృత్వ ప్రభుత్వం నడుస్తోందని ఆరోపించారు. పార్లమెంట్‌లో ఎంపీలను ప్రభుత్వం గౌరవించడం లేదని, ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష సభ్యులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. నిబంధనల ప్రకారం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను పోలీసులతో కొట్టించడం దారుణమని ఖర్గే మండిపడ్డారు. అన్యాయాన్ని ప్రశ్నించకుండా విద్యార్థులు, ప్రతిపక్షాలను అడ్డుకోవడానికే ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. తమ పోరాటాన్ని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే లక్షలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఇదిలా ఉండగా, విద్యార్థులపై పోలీసుల చర్యలను నిరసిస్తూ ప్రతిపక్ష ఎంపీలు బుధవారం నల్ల దుస్తుల్లో పార్లమెంట్ సమావేశాలకు హాజరయ్యారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా సహా పలువురు విపక్ష సభ్యులు పార్లమెంట్ వెలుపల నిరసన తెలిపారు. విద్యార్థులు లేవనెత్తుతున్న న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## ఉద్రిక్తంగా కాంగ్రెస్ 'చలో లోక్‌భవన్'

**మొదటిపేజీ తరువాయి**

ఎమ్మెల్యే దానం నాగేందర్, ప్రభుత్వ సలహాదారు షబీర్ అలీ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా నాయకులు చేతులకు సంకెళ్లు వేసుకుని వినూత్న రీతిలో తమ నిరసనను తెలిపారు.

కాంగ్రెస్ ర్యాలీ నేపథ్యంలో నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ముందస్తుగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ప్రారంభమైన ర్యాలీ లోక్‌భవన్ సమీపంలోని ప్రధాన కూడలికి చేరుకోగానే, పోలీసులు ఏర్పాటు చేసిన మూడంచెల బారికేడ్లతో అడ్డుకున్నారు. పోలీసుల ఆంక్షలను దాటుకుని ముందుకు వెళ్లేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు ప్రయత్నించడంతో తీవ్ర తోపులాట జరిగి ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. దీంతో పంజాగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి అదనపు బలగాలను, మహిళా కానిస్టేబుళ్లను రప్పించి రక్షణను మరింత పెంచారు.

పరిస్థితి చెయ్యిదాటి పోకుండా చూసేందుకు పోలీసులు ర్యాలీని అడ్డుకుని ప్రధాన నాయకులను అదుపులోకి తీసుకున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, మహమ్మద్ అజారుద్దీన్, షబీర్ అలీ తదితరులను పోలీసులు అరెస్టు చేశారు. పీసీసీ అధ్యక్షుడిని, మంత్రులను నాంపల్లి పోలీసు స్టేషన్‌కు, ఇతర ముఖ్య నేతలను పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు తరలించారు. అనంతరం కొద్దిసేపటికి వారందరినీ సొంత పూచీకత్తుపై పోలీసులు విడుదల చేశారు.

పోలీసు అరెస్టు అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఢిల్లీలో రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేశారని, మహిళ అని కూడా చూడకుండా ప్రియాంకా గాంధీ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. దేశంలో ప్రధాని మోదీ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పూర్తిగా మంటగలుపుతున్నారని ఆరోపించారు. నీట్ పరీక్షల అక్రమాలపై సమాధానం చెప్పలేక, బాధ్యత వహించాల్సిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయకుండా తప్పించుకుంటున్నారని, పోలీసు బలగాలతో రాజ్యాంగాన్ని నడుపుతామంటే దేశ ప్రజలు సహించరని హెచ్చరించారు.

ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీల అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్‌లో స్వయంగా నిరసన తెలిపారు. కొడంగల్‌లోని తన నివాసం నుంచి సుమారు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు సీఎం రేవంత్ రెడ్డి భారీ పాదయాత్రగా వెళ్లారు. ఈ ర్యాలీలో స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా హనుమకొండ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఆయనతో పాటు రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ ఆందోళనలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క విమర్శించారు.

# నీట్ రద్దుతోనే సమస్యకు పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి**

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సహా ఇతర ప్రజాప్రతినిధులను పోలీసులు అరెస్టు చేయడాన్ని తమిళనాడు సీఎం విజయ్ తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, విపక్ష నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య సూత్రాలకు పూర్తిగా విరుద్ధమని వ్యాఖ్యానించారు. దిల్లీ వీధుల్లో న్యాయం కోసం పోరాడుతున్న ప్రతిపక్షాల ఆందోళనలకు తమ పార్టీ తరఫున సంపూర్ణ నైతిక మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. నీట్ వంటి కేంద్రీకృత పరీక్షల రుగ్మత నుంచి దేశ విద్యార్థులకు విముక్తి లభించాలంటే విద్యా రంగాన్ని కేంద్ర ఆధిపత్యం నుంచి తప్పించాలని విజయ్ అభిప్రాయపడ్డారు. విద్యను, ముఖ్యంగా వైద్య విద్యను తిరిగి రాజ్యాంగంలోని 'రాష్ట్ర జాబితా' పరిధిలోకి చేర్చడమే ఈ రుగ్మతలకు ఏకైక శాశ్వత పరిష్కారమని ఆయన కుండబద్దలు కొట్టారు. రాష్ట్రాల విద్యా అవసరాలు, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకే ఉండాలని స్పష్టం చేశారు.

విద్యను రాష్ట్ర జాబితాలోకి మార్చడానికి ఏవైనా చట్టపరమైన, విధానపరమైన లేదా రాజ్యాంగబద్ధమైన అడ్డంకులు ఉంటే, దానికి ప్రత్యామ్నాయంగా ఒక 'ప్రత్యేక ఉమ్మడి జాబితా'ను రూపొందించాలని సీఎం విజయ్ సూచించారు. ఈ మధ్యంతర చర్య ద్వారా సాధారణ విద్యతో పాటు వైద్య విద్యపై కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు నిర్ణయాధికారం కల్పించవచ్చని తెలిపారు. తమ పార్టీ ఆవిర్భావ సమయం నుంచే ఈ విధానాన్ని స్పష్టంగా బలంగా వినిపిస్తున్నామని, తమిళనాడు విద్యార్థుల భవిష్యత్తు కోసం ఈ పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.

మరోవైపు నీట్ పేపర్ లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) గత కొన్ని రోజులుగా దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తీవ్రస్థాయిలో ఆందోళనలు నిర్వహిస్తోంది. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని డిమాండ్ చేస్తూ వందలాది మంది మద్దతుదారులు దిల్లీ వీధుల్లో ఆందోళనకు దిగారు. పరీక్షల నిర్వహణలో అక్రమాలపై జంతర్‌మంతర్ వద్ద నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణ వేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను దిల్లీ పోలీసులు బలవంతంగా ఆస్పత్రికి తరలించడంతో నిరసనల తీవ్రత ఒక్కసారిగా పెరిగింది. ఈ చర్యతో ఆగ్రహించిన సీజేపీ నాయకత్వం 'సంసద్ చలో' (పార్లమెంట్ ముట్టడి)కి పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో ఒక్కసారిగా దేశం నలుమూలల నుంచి వేలాది మంది విద్యార్థులు, యువకులు దిల్లీకి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

పార్లమెంట్ వైపు దూసుకుపోతున్న వేలాది మంది నిరసనకారులను నిరోధించేందుకు దిల్లీ పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటుకుని వెళ్లేందుకు ఆందోళనకారులు ప్రయత్నించారు. దీంతో పోలీసులకు, నిరసనకారులకు మధ్య తీవ్రస్థాయిలో ఘర్షణ చోటుచేసుకుంది. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలను ప్రయోగించడంతో పాటు విచక్షణా రహితంగా లాఠీఛార్జ్ చేశారు. ఈ ఘటనలో పలువురు విద్యార్థులు, నిరసనకారులతో పాటు పోలీసులకు కూడా తీవ్ర గాయాలయ్యాయి. రక్తం చిందిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు వ్యక్తమయ్యాయి.

నిరసనలు ఉగ్రరూపం దాల్చడం, విపక్షాల నుంచి తీవ్ర ఒత్తిడి రావడంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చింది. సీజేపీ ప్రతినిధి బృందంతో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో తమ డిమాండ్లపై కేంద్రం నుంచి సానుకూల స్పందన వచ్చిందని సీజేపీ ప్రతినిధులు తెలిపారు. ఇదే సమయంలో తీవ్ర వివాదాస్పదమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాతో అత్యవసరంగా భేటీ అయ్యారు. మంత్రి రాజీనామా మరియు నీట్ వివాదంపై వీరిద్దరి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినప్పటికీ, భేటీ వివరాలను అధికారికంగా వెల్లడించలేదు.

## మరింత పెరగనున్న విద్యుత్ వినియోగం

**మొదటిపేజీ తరువాయి**



సిబ్బంది ముందస్తు ప్రణాళికలు, అహర్నిశల శ్రమతో అధిగమించామని, ప్రజలకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఉచిత, నాణ్యమైన విద్యుత్‌ను అందించగలుగుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో అసలు విద్యుత్ కోతలు (పవర్ కట్స్) లేవని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖరాకండిగా స్పష్టం చేశారు. కేవలం వర్షాలు, ఈదురుగాలులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు స్తంభాలు నేలకూలడం, కరెంట్ లైన్లపై చెట్లు పడటం వల్ల జరిగే తాత్కాలిక అంతరాయాలను ప్రజలు పవర్ కట్‌గా భావించవద్దని కోరారు. ఎన్‌పీడీసీఎల్ పరిధిలోని కాళేశ్వరం, దేవాదుల, సీతారామ వంటి భారీ ఎత్తిపోతల పథకాలతో పాటు వర్షాభావం వల్ల రైతులు బోర్ వెల్స్ వాడటం పెరిగినా, ఆ డిమాండ్‌ను ప్రభుత్వం విజయవంతంగా మేనేజ్ చేసిందన్నారు. 'ప్రజా బాట', 'పొలం బాట' ద్వారా అధికారులు నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నారని అభినందించారు.

సాధారణంగా వర్షాకాలంలో రాష్ట్ర విద్యుత్ పీక్ డిమాండ్ 11,000 మెగావాట్లుగా మాత్రమే ఉంటుందని, అయితే ఈసారి ఎల్ నినో ప్రభావంతో అనూహ్యంగా వేసవిని తలపిస్తూ 16,500 మెగావాట్లకు చేరిందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఒకవైపు డిమాండ్ విపరీతంగా పెరగగా, మరోవైపు ప్రాజెక్టుల్లో నీటి లభ్యత తగ్గడంతో 2,000 మెగావాట్ల జల విద్యుత్ (హైడల్ పవర్) ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఈ పరిణామాలు పంపిణీ వ్యవస్థపై తీవ్రమైన ఒత్తిడి తెచ్చినప్పటికీ, ప్రభుత్వం సమర్థవంతమైన నిర్వహణతో నిరంతర విద్యుత్ సరఫరాను సాధ్యం చేసిందని తెలిపారు.

వినియోగదారులకు అందించే సేవా ప్రమాణాలను సరికొత్త ఎత్తులకు తీసుకెళ్లేందుకు దేశంలోనే ప్రథమంగా తెలంగాణలో 'ఎలక్ట్రిసిటీ అంబ్యులెన్స్' సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని భట్టి విక్రమార్క ప్రకటించారు. గతంలో హెల్త్ కేర్ రంగంలో తీసుకొచ్చిన 108 అంబ్యులెన్స్ తరహాలోనే, ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లు, నిచ్చెనలు, వైర్లు మరియు నిపుణులైన ఇంజనీర్లు నిరంతరం సిద్ధంగా ఉండేలా ఈ ప్రత్యేక వాహనాలను రంగంలోకి దించామన్నారు. వినియోగదారులు టోల్ ఫ్రీ నంబర్ 1912 కు ఫోన్ చేయగానే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికత ద్వారా క్షణాల్లో సమాచారం అంబ్యులెన్స్ సిబ్బందికి చేరి, నిమిషాల వ్యవధిలోనే ఘటనా స్థలానికి చేరుకుని సమస్యను తక్షణమే పరిష్కరిస్తుందని వివరించారు.

గత ప్రభుత్వ హయాంలో భారీ వడ్డీలకు తెచ్చిన పాత రుణాలను సమీక్షించి, 'రీస్ట్రక్చరింగ్' చేయడం ద్వారా విద్యుత్ సంస్థల ఆర్థిక భారాన్ని గణనీయంగా తగ్గించబోతున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థల రుణభారం తగ్గించి, నిర్వహణ సమర్థతను పెంచడం ద్వారా ఎన్‌పీడీసీఎల్, ఎస్‌పీడీసీఎల్ డిస్కంలను దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, సీఎండీ వరుణ్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ రంగానికి వెన్నెముక లాంటి లైన్‌మెన్లు, కింది స్థాయి ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విధి నిర్వహణలో దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగి సిబ్బంది మరణిస్తే ఆ కుటుంబానికి ఆర్థికంగా కొండంత ఆసరాగా ఉండేందుకు రూ.1.20 కోట్ల బీమా సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. అలాగే లైన్ క్లియరెన్స్ పనుల్లో జరిగే ప్రమాదాలను అరికట్టేందుకు సిబ్బందికి అత్యాధునిక సేఫ్టీ కిట్లు, యూనిఫారాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'గృహజ్యోతి' పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పొందుతున్న 53 లక్షల పేద కుటుంబాల విద్యుత్ బిల్లుల మొత్తాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ నేరుగా డిస్కం కంపెనీలకు జమ చేస్తోందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఉచిత పథకాల వల్ల డిస్కంలపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. తెలంగాణ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం, రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంప్‌సెట్లకు ఉచిత విద్యుత్ అందించేందుకు ఏటా భరిస్తున్న రూ.14,000 కోట్ల సబ్సిడీ నిధులను కూడా సమయానుకూలంగా విడుదల చేస్తోందన్నారు. ఆర్థిక శాఖ ఈ సబ్సిడీ మొత్తాన్ని నేరుగా డిస్కంలకు చెల్లిస్తుండటంతో సంస్థలు ఆర్థికంగా స్థిరపడటమే కాకుండా, రైతాంగానికి ఉచిత, నాణ్యమైన 24 గంటల విద్యుత్ సరఫరాకు ఎక్కడా ఢోకా లేకుండా పోతోందని పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ డ్రామాలే

**మొదటిపేజీ తరువాయి**

అది బీజేపీకే లాభమని, ఆయన తమ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు. ప్రధాని నివాసం వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకే పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారని, నీట్ అంశంపై కేంద్రం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే, రాహుల్ కాబోయే ప్రధాని అని రేవంత్ రెడ్డి అనడం పెద్ద జోక్ అని కొట్టిపారేశారు.

ఢిల్లీలో రాహుల్ గాంధీ, తెలంగాణలో రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ కేవలం రాజకీయ నాటకాలేనని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను ప్రజలు ప్రతిపక్షంగా కూడా చూడటం లేదని, సీజేపీతో పోటీ పడేందుకే ఈ తరహా నిరసనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మరోవైపు, తెలంగాణలో సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతుంటే, ఎరువులు అందక రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలు మాని వెంటనే రైతులకు నీరందించి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నన్ను దెబ్బ తీసేందుకు కుట్ర

**మొదటిపేజీ తరువాయి**

సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కొడంగల్‌లో తనను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక, స్థానికంగా ఇబ్బందులు సృష్టిస్తే తన ఫోకస్ అంతా ఇక్కడే ఉండిపోతుందని విపక్షాలు భావిస్తున్నాయన్నారు. కొడంగల్‌లోనే తనను కట్టిపడేస్తే రాష్ట్రస్థాయిలో పాలనపై దృష్టి పెట్టలేడని భావించి ఇక్కడ పొగబెడుతున్నారని విమర్శించారు. అయితే కొడంగల్‌లో తనకోసం ప్రాణమిచ్చే కాంగ్రెస్ సైనికులు ఉన్నారని, వారి ముందు ప్రత్యర్థుల కుట్రలు, కుతంత్రాలు ఏమాత్రం సాగవని ధీమా వ్యక్తం చేశారు.

కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లేసిన పేద ప్రజల ఓట్లను దొంగతనంగా తొలగించేందుకు బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రయత్నిస్తున్నారని సీఎం ఆరోపించారు. తనకు రాజకీయంగా అండగా నిలిచి, గెలిపించిన కొడంగల్ ప్రజలే ఈ కుట్రదారులను క్షేత్రస్థాయిలోనే తిప్పికొట్టాలని, పొలిటికల్‌గా బొందపెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును అడ్డదారిలో తొలగించాలని చూసే వారి పట్ల నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

మహిళా సాధికారత, రాజకీయ ప్రాతినిధ్యంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే రోజుల్లో రాజకీయ రంగంలో మహిళలదే పూర్తి ఆధిపత్యం నడుస్తుందని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే 50 శాతం రిజర్వేషన్లు సాధించుకున్న మహిళలు, త్వరలోనే అమల్లోకి రానున్న చట్టసభల రిజర్వేషన్ల ద్వారా అసెంబ్లీ, పార్లమెంట్లలోనూ 33 శాతం స్థానాలు కైవసం చేసుకోబోతున్నారని గుర్తుచేశారు. దీనివల్ల నిర్ణయాధికారంలో మహిళల పాత్ర మరింత కీలకమవుతుందన్నారు.

మహిళల ప్రాతినిధ్యం పెరుగుతున్న తరుణంలో పురుషులు తమ ధోరణిని మార్చుకోవాలని సీఎం చమత్కరించారు. ఎప్పటికీ సమాజంలో, రాజకీయాల్లో మగవారిదే పెత్తనం అని భావించే రోజులకు కాలం చెల్లిపోయిందని వ్యాఖ్యానించారు. పురుషులు బాధ్యతాయుతంగా పనిచేసి తమ ఉనికిని కాపాడుకోకపోతే, రాబోయే రోజుల్లో ఇళ్లకే పరిమితమై వంట చేసుకోవాల్సిన పరిస్థితులు వస్తాయని సరదాగా వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలతో సభలో నవ్వులు పూశాయి.

రాష్ట్రంలో జరుగుతున్న ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ/నమోదు ప్రక్రియపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని సీఎం సూచించారు. "ఓటు హక్కు లేని మనిషి జీవించి ఉన్నా చచ్చిపోయిన వారితో సమానం" అంటూ తీవ్రమైన వ్యాఖ్య చేశారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, లబ్ధి అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ప్రతీ అర్హుడైన పౌరుడు ఎస్ఐఆర్ ఫారాలు పూర్తి చేసి తమ ఓటు హక్కును పదిలపరుచుకోవాలని కోరారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇప్పటికే 78 శాతానికి పైగా ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని సీఎం వెల్లడించారు. స్వయంగా తాను కూడా ఈ ప్రక్రియలో భాగస్వామ్యమయ్యారు. తన సమాచారాన్ని సమగ్రంగా ఎస్ఐఆర్ ఫారంలో నమోదు చేసి, స్థానిక బూత్ లెవెల్ ఆఫీసర్‌కు (బీఎల్వో) స్వయంగా అందజేశారు. ప్రజాప్రతినిధులు ముందుకు ఉండి తమ తమ ప్రాంతాల్లో వంద శాతం ఓటర్ల నమోదు జరిగేలా చూడాలని ఈ సందర్భంగా అధికారులను, నాయకులను ఆదేశించారు. అంతకుముందు, దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ కొడంగల్‌లో సీఎం రేవంత్ రెడ్డి భారీ నిరసన చేపట్టారు. కొడంగల్‌లోని తన నివాసం నుంచి మొదలుకొని సుమారు ఒక కిలోమీటరు దూరంలో ఉన్న విప్లవమూర్తి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్రగా వెళ్లారు. సీఎం వెంట కాంగ్రెస్ శ్రేణులు, స్థానిక ప్రజలు భారీగా తరలివచ్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ట్రాన్స్‌కో డీఈ ఇంట్లో ఏసీబీ దాడులు..

**మొదటిపేజీ తరువాయి**

పాటు కియా, మహీంద్రా, బలెనో కంపెనీలకు చెందిన మూడు కార్లను స్వాధీనం చేసుకున్నారు. ముత్యం వెంకటరమణ ప్రస్తుతం రెడ్‌కోలో డిప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

**భార్య పేరుతో ప్లాట్లు..**

**గతంలోనూ లంచం కేసులో అరెస్ట్**

సోదాల్లో ముత్యం వెంకటరమణ భార్య స్వప్న పేరుతో నిర్మాణ రంగంలో భారీ స్థాయిలో ఆస్తులు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది. ఆంజనేయనగర్, మూసాపేట్ ప్రాంతాల్లో 10 ఫ్లాట్లు, నాలుగు రెసిడెన్షియల్ ఫ్లాట్లు, G+3 కమర్షియల్ భవనాలు, ఖానామెట్ గుట్టల బేగంపేట్‌లో G+5 కమర్షియల్ భవనం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 2019లో రూ.26 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ముత్యం వెంకటరమణపై అప్పటి నుంచే నిఘా కొనసాగుతోందని, విద్యుత్ శాఖలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన సమయంలో అక్రమాస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న ఆస్తులు, పత్రాల ఆధారంగా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగుతోంది.





## జహీరాబాద్ మున్సిపాలిటీ ఏరియాలో వర్షం కురిస్తే చాలు ప్రజల ప్రాణాలు అరచేతిలోనే

**జహీరాబాద్ జూలై 22 (ప్రజాక్షేత్రం):**

ప్రధాన రహదారులపై గుంతలు అరగజం పాటు లోతుకు ఉన్నప్పటికీ రోడ్డుపైన వర్షం నీరు చేరుకోవడంతో గుంతలు ఎక్కడున్నాయో ఎర్రటి నీటిలో తెలవక టూవీలర్ ప్రయాణదారుల ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు

ప్రధానంగా జహీరాబాద్ నుండి తాండూర్ వెళ్లే రహదారి ప్రధానంగా మనం చూసుకుంటే బాగా రెడ్డి ఫ్లైఓవర్ నుండి రాంనగర్ మరియు మల్చల్మ గ్రామం వరకు రోడ్డు మొత్తం పాడైనప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా కనీసం మరమ్మత్తులు చేయాలన్న ఆలోచనలు లేరు డాంబర్ రోడ్ మొత్తం గుంతలతో పాడైన ఇస్తే ఆ గుంతలలో సేడే మన్నును తెచ్చి నింపుతున్నారు ఆ సేయడం అన్న కాస్త నీటిలో నాని బురదగా మారడమే కాకుండా ప్రయాణించే ప్రయాణకుల వాహన టైర్లకు గ్రిప్ ఇవ్వకుండా బండ్లు జారీ ప్రజలు బొక్క బోర్లా పడుతున్నారు ఇంత జరుగుతున్న అధికారులు గానీ నియోజకవర్గ ఎమ్మెల్యే గాని పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్ గాని మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ గాని రోడ్డు నిర్మాణ శాఖ అధికారులు గానీ చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు చెప్పుకోవడానికే వంద ఫీట్ల రోడ్డు రెండు వైపులా కాల్వల్ల నిర్మాణం లేక ఫ్లై ఓవర్ పక్కన ఉన్న ఉష్కా అడ్డ దగ్గర రోడ్డు ఎంత దంసంగా అయిందో మీకు అందరికీ తెలుసు వందల టన్నుల కొద్ది లారీల బరువుకు రోడ్డు మొత్తము పెద్ద పెద్ద గుంతలుగా మారింది ఉష్కా అడ్డ దగ్గర నుండి రాంనగర్ వరకు పుష్క లారీలు రోడ్డు పైనే కంకర్ షాపులు రోడ్డుపైనే హార్డ్వేర్ షాపులు రోడ్డుపైనే 100 ఫీట్ల రోడ్డు చెప్పడానికి మాత్రమే 20 ఫీట్ల రోడ్డుకు మాత్రం పరిమితం చేసిన షాపు ఓనర్లు వారిపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారో సమాధానం చెప్పాలి రెండు వైపులా కాల్వల నిర్మించి 100 ఫీట్ల రోడ్డును పూర్తిగా ప్రజలకు అందుబాటులో తేవాలని మొహమ్మద్ ఇమ్రాన్ 10 వ వార్డ్ బిఆర్ఎస్ సీనియర్ లీడర్ జహీరాబాద్ డిమాండ్ చేస్తున్నారు.

## విద్యార్థుల కష్టాన్ని చూసి చలించిపోయా

- **ఇకపై నడిచి వెళ్లే పనిలేదు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్**

**దేవరకద్ర జూలై 22 (ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యే స్వగ్రామమైన ధమగ్నాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆయన బుధవారం ఉచితంగా సైకిళ్లు మరియు షూస్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పంపిణీ కార్యక్రమంలో విద్యార్థులకు సైకిళ్లు అందజేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, ప్రతి ఒక్క విద్యార్థి విద్యా ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు.

విద్యార్థుల కష్టాన్ని చూసి చలించిపోయా - ఇకపై నడిచి వెళ్లే పనిలేదు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. రోజూ పాఠశాలలకు కిలోమీటర్ల కొద్దీ విద్యార్థులు తీవ్ర ఎండలో, వర్షంలో నడుచుకుంటూ వెళ్తుండటాన్ని చూసి తన మనసు తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో ఏ ఒక్క ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కూడా ఇకపై నడుచుకుంటూ బడికి వెళ్లే ఇబ్బంది పడకూడదనే దృఢ సంకల్పంతోనే ఈ ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వివరించారు.

ఇకపై విద్యార్థులెవరూ పాఠశాలలకు నడిచి వెళ్లాల్సిన అవసరం లేదని, అందరూ తమ సైకిళ్లపై జాగ్రత్తగా వెళ్తూ.. ప్రయాణ సమయాన్ని ఆదా చేసుకుని బాగా చదువుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడి 5వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

- **గ్రామ సర్పంచ్‌కు బీజేపీ దళిత మోర్చా కృతజ్ఞతలు**

**చిగురుమామిడి,జూలై 22 (ప్రజాక్షేత్రం):**

చిగురుమామిడి గ్రామంలోని 5వ వార్డు (దళితవాడ)లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా హర్షం వ్యక్తం చేసింది.బీజేపీ దళిత మోర్చా చిగురుమామిడి మండల అధ్యక్షుడు దొంత కర్ణకర్ మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం కోసం పార్టీ తరపున ప్రజల సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేశామని తెలిపారు. పనులు ప్రారంభమయ్యేలా సహకరించిన గ్రామ సర్పంచ్ శ్రీమతి ఆకవరం భవాని-శివప్రసాద్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 5వ వార్డు ప్రజల చిరకాల కోరిక నెరవేరడం ఆనందకరమని పేర్కొన్న ఆయన, గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో బీజేపీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని అన్నారు. "అభివృద్ధే మా లక్ష్యం - ప్రజల సంక్షేమమే మా ఎజెండా" అనే నినాదంతో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.



## రోడ్డు భద్రతే లక్ష్యం.. బూర్గంపాడులో ఎంవీఐ వెంకట పుల్లయ్య ఆకస్మిక తనిఖీలు

- **ఎల్ఈడి లైట్లు, నిబంధనలు ఉల్లంఘించే వాహనాలపై కఠిన చర్యలు**
- **హెల్మెట్, సీటుబెల్ట్, ఒరిజినల్ పత్రాలు తప్పనిసరి – ఎంవీఐ హెచ్చరిక**

**బూర్గంపాడు,జూలై 22 (ప్రజాక్షేత్రం):**





రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ) వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో బుధవారం ఆకస్మిక వాహన తనిఖీలు నిర్వహించారు.మండలంలోని ప్రధాన రహదారులపై చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను ఆపి రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్,ఇన్సూరెన్స్,కాలుష్య నియంత్రణ,ఫిట్‌నెస్ తదితర పత్రాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంవీఐ వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, ఇటీవల అధిక పవర్ కలిగిన ఎల్ఈడి లైట్లు, ఫాగ్ లైట్లు, నిబంధనలకు విరుద్ధమైన బల్బులు వాహనాలకు అమర్చడం వల్ల ఎదురుగా వచ్చే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడి ప్రమాదాలు పెరుగుతున్నాయని తెలిపారు. అలాంటి మార్పులు చేసిన వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ఆర్‌సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, పీయూసీ ఒరిజినల్ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. తనిఖీల సందర్భంగా నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించినట్లు ఎంవీఐ వెంకట పుల్లయ్య తెలిపారు.రోడ్డు భద్రతపై ప్రతి వాహనదారుడు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు.




## అరెస్టులతో విద్యార్థులను, రాహుల్ గాంధీని అడ్డుకోలేరు : దేవరకద్ర ఎమ్మెల్యే జియంఆర్

**దేవరకద్ర జూలై 22 (ప్రజాక్షేత్రం):**

చిన్నచింతకుంట మండలం బండర్ పల్లి ఎక్స్ రోడ్డు రాయి చూర్ హైవేపై దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో నీట్ పేపర్ లీక్ వ్యవహారానికి వ్యతిరేకంగా, ఢిల్లీలో విద్యార్థులకు మద్దతుగా ఆందోళన చేపట్టిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అక్రమంగా అరెస్టు చేయడాన్ని మరియు విచక్షణారహితంగా విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడాన్ని, టియర్ గ్యాస్ ప్రయోగించడానికి నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన (ధర్నా) కార్యక్రమం నిర్వహించి, దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరియు మోడీ కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు నినాదాలు చేశారు.

ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, విద్యార్థులపై లాఠీ ఛార్జ్ చేయడం, టియర్ గ్యాస్ ప్రయోగించడం అమానుషమని దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు, నీట్ పరీక్షల వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, యువతకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలే ముందుండాలి.

- **ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి**
- **పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సూచన**

**వనపర్తి,జూలై 22 (ప్రజాక్షేత్రం):**

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (సర్) ప్రక్రియను రాజకీయ పార్టీలు సామాజిక బాధ్యతగా భావించి వేగవంతం చేయాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం అచ్యుతాపురం, రాజానగరం గ్రామాల్లో పర్యటించిన ఆయన సర్ ప్రక్రియ పురోగతిని పరిశీలించి అధికారులకు, పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు.

వనపర్తి పట్టణంలో మొత్తం 63,246 మంది ఓటర్లలో ఇప్పటివరకు కేవలం 57 శాతం వివరాల నమోదే పూర్తైందని పేర్కొన్న ఆయన, మిగిలిన ప్రక్రియను వేగంగా పూర్తి చేసేందుకు పట్టణ ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు తుది జాబితాలో చోటు దక్కేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

ఓటరు జాబితా సవరణను ప్రజాస్వామ్య పరిరక్షణలో కీలక ప్రక్రియగా భావించాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు నిరంజన్ రెడ్డి సూచించారు. ప్రతి గ్రామంలో ప్రజలకు సర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, అర్హులైన వారందరూ దరఖాస్తులు పూర్తి చేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల వారీగా పర్యటిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావడం సంతోషకరమని, నిర్ణయించిన లక్ష్యాన్ని సాధించేందుకు పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస రమేష్ గౌడ్,కె.మాణిక్యం,విజయ్ కుమార్,ధర్మా నాయక్,మాధవ్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,దేవర్ల నరసింహ,సుదర్శన్ రెడ్డి, హేమంత్ ముదిరాజ్, శారద, ఆశన్న,సర్పంచ్ బాలయ్య, చిట్యాల రాము,శంకర్ గౌడ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



## యాలాల మండలానికి కోకట్ ఆదర్శం

- **సుమారు రూ.2.50 లక్షలతో 22 సిసి కెమెరాలు ప్రారంభం**
- **కోకట్ సర్పంచ్ రాజేందర్ రెడ్డి,**

**యాలాల జూలై 23(ప్రజాక్షేత్రం):**

యాలాల మండలానికి కోకట్ ఆదర్శప్రాయంగా నిలుస్తుందని ఎంపీడీవో శ్రీజ అన్నారు. యాలాల మండలంలోని కోకట్ గ్రామపంచాయతీ లో బుధవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచు రాజేందర్ రెడ్డి , వార్డు సభ్యులు కలిసి రూ.2.50 లక్షలతో 22 సీసీ కెమెరాలు కార్యక్రమానికి ఎంపీడీవో ముఖ్యఅతిథిగా హాజరై కెమెరాలు ప్రారంభించారు. ఎంపీడీవో శ్రీనిజ మాట్లాడుతూ.. కెమెరాల ఏర్పాటుతో గ్రామంలో పవాంఛనీయ సంఘటనలు జరగకుండా కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నరు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామానికి రక్షణ నేత్రాలుగా ఉపయోగపడతాయన్నారు. కోకట్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామ పాలకవర్గాలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నేరాలు జరిగినప్పుడు కెమెరాల ద్వారా గుర్తించడం సులభతరం అవుతుందన్నారు. వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్, ధరించాలని, ద్రౌపత్రాలు ఉంచుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడప రాదన్నారు. ఎంఈఓ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలు, యువతను తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్,వార్డు సభ్యులు,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవిష్యత్తుతో చితగాటం ఆడితే సహించేది లేదు

- **పేపర్ లీకేరును అరికట్టాలి.**
- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.**
- **లక్ష్మి నారాయణ పుర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా,నిరసన**
- **నీట్ మంటలు..**
- **కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి**
- **ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.**

**యాలాల జూలై 23(ప్రజాక్షేత్రం):**

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, బాదులను కఠినంగా శిక్షించాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా యాలాల మండలంలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా, నిరసన, కార్యక్రమంలో తాండూర్ ఎమ్మెల్యే ఉయ్యని మనోహర్ రెడ్డి బుధవారం పాల్గొని మాట్లాడారు.. మనం ఇక్కడికి వచ్చింది రాజకీయాల కోసం కాదు.. మన విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్నారు. విద్యార్థులకు మద్దతుగా నిలిచిన రాహుల్ గాంధీ పై పోలీసులతో దాడి చేయించడం పూర్తిగా ఖండిస్తూ, యాలాల కాంగ్రెస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. దేశంలో లక్షలాదిమంది విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆచరణకు, డాక్టర్ కావాలని తమకలను సహకారం చేసుకున్నందుకు రాత్రింబవళ్లు కష్టపడి చదువుతున్నారు. అయితే పేపర్ లీకేజీలు, పరీక్షల్లో అవకాతవక ల కారణంగా వారి భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారుతుందన్నారు. కష్టపడి చదివిన విద్యార్థులకు అన్యాయం జరిగితే మనం చూస్తూ ఊరుకోభోం అని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నైతిక బాధిత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై పార్లమెంటులో సమగ్రంగా చర్చ జరిపి,భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుర్వ మహిపాల్ యాదవ్,సర్పంచులు,చైర్మన్లు, వైస్ చైర్మన్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కేంద్రప్రభుత్వ వైఖరి పై నిరసన

**భద్రాచలం,జూలై22:(ప్రజాక్షేత్రం):**

భద్రాచలం అంబేద్కర్ సెంటర్ లో యూత్ కాంగ్రెస్ ఢిల్లీలో జరిగిన నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని నిరసిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ , జిల్లా కార్యదర్శులు రామ్మూర్తి , ప్రణయ్ , యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చింత్రాల అరుణ్ గారు, భద్రాచలం నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్ , ఉపాధ్యక్షులు గాడి విజయ్ , భద్రాచలం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల వెంకట్ , కార్యదర్శి మాచినేని భాను పటు పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ యువత భవిష్యత్తుతో ఆటలాడే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను అమలు చేయాలని డిమాండ్ చేశారు.



## రైతులకి నష్టం జరిగితే ఆందోళనలు చేపడతాం

**భద్రాచలం,జూలై22(ప్రజాక్షేత్రం):**

ఈరోజు ఉదయం బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు మానెం రామకృష్ణ ఆర్ కొత్తగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో, రైతులకు తాలిపేరు ప్రాజెక్ట్ నీటి సమస్యపై చర్ల టూ భద్రాచలం రోడ్డుల పరిస్థితి గురించి అనేక సమస్యలపై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా మానెం రామకృష్ణ మాట్లాడుతూ 17 జూలై నెలలో రైతులకు తీపికబురు అని ఎమ్మెల్యే తాలిపేరు కుడి కాలువకు ఎడమ కాలవకు ఒక చుక్క నీరు వదిలారు. సీతారామ ప్రాజెక్ట్ డంపింగ్ చేయుటకు నీళ్లు లేక తాలిపేరు ప్రాజెక్ట్ నుంచి 15 గేట్లు ఎత్తి నీటిని గోదావరిలోకి వదలిపెట్టారు. ఇక్కడ రైతులకు నష్టం చేస్తున్నారు. మరోసారి రైతులకు నష్టం చేస్తే బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో బిఆర్ యస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు,కో కన్వీనర్ పవన్,బి.సి సెల్ సెక్రటరీ కేప గణేష్,సీనియర్ నాయకులు గొర్ల రాజబాబు,కాకి అనిల్, పంజా రాజు,జోగి రాజు, తెల్లం లక్ష్మినారాయణ ఏనుటి జనార్ధన్,దామోదర్ల శ్రీనివాస రావు,రాము పాల్గొన్నారు

## హోతికే గ్రామంలో తాగునీటి సమస్యకు చెక్

- **నూతన బోరు మోటర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనస్ వార్డు కౌన్సెల్ వకీల్ చౌహాన్**

**జహీరాబాద్ జూలై 22 (ప్రజాక్షేత్రం):**

జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు హోతికే గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా నూతన బోరు మోటర్ ను మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ ప్రారంభించారు. దీంతో గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా వార్డు ప్రజలను ఉద్దేశించి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు అందించడం మా మొదటి బాధ్యత. ప్రతి ఇంటికి అవసరమైన మౌలిక సదుపాయాలు చేరేలా మున్సిపాలిటీ నిరంతరం కృషి చేస్తుంది. ఏ వార్డులోనైనా తాగునీటి సమస్య తలెత్తితే వెంటనే స్పందించి పరిష్కరిస్తాం. ప్రజలు ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం. అభివృద్ధి పనుల్లో ఎలాంటి రాజీ ఉండదు. ప్రజల సహకారంతో జహీరాబాద్ ను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం అని అన్నారు.

అదేవిధంగా ప్రజలు మున్సిపాలిటీ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలి. తాగునీటి వనరులను పరిరక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని సూచించారు.

మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్ మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల్లో తాగునీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నాం. అవసరమైన చోట బోరు మోటార్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదు పై వెంటనే స్పందించి పరిష్కారం చూపిస్తాం అని తెలిపారు.

హోతికే వార్డు ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్, కమిషనర్ ప్రభాకర్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



# జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం.. ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తాం

- **అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు, గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం టీయూడబ్ల్యూజే ఉద్యమం**
- **షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**షాబాద్,జూలై 22(ప్రజాక్షేత్రం):**



జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) ప్రధాన లక్ష్యమని, అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు, గ్రూప్ ఇన్సూరెన్స్ వంటి కీలక డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తీసుకువస్తామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన టీయూడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమాజ శ్రేయస్సు కోసం నిత్యం ప్రజల మధ్య ఉండి పనిచేసే వర్కింగ్ జర్నలిస్టులకు కనీస సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయడం, కార్పొరేట్ వైద్యం అందేలా ఉచిత హెల్త్ కార్డులను పునరుద్ధరించడం, కుటుంబాలకు భరోసానిచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించడం వంటి ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులంతా విభేదాలు పక్కనబెట్టి ఐక్యంగా ముందుకు వచ్చి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ, మండల స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తామని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి సూచనల మేరకు ఈ నెల 20 నుంచి జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ అన్ని నియోజకవర్గాలు, మండల కమిటీలను పూర్తి చేస్తున్నామని చెప్పారు.

జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు జరిగినా, అక్రమ కేసులు నమోదైనా టీయూడబ్ల్యూజే తీవ్రంగా స్పందించి లీగల్ సెల్ ద్వారా పూర్తి న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో జర్నలిస్టుల కోసం ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, త్వరలో చేవెళ్ల నియోజకవర్గంలో కూడా ప్రత్యేక హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, సూర్యనారాయణ, రమేష్, ఈసీ సభ్యులు ఇలియాజ్ షరీఫ్, చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డిమోని యాదయ్య, షాబాద్ మండల మాజీ అధ్యక్షుడు పోనమోని రమేష్ యాదవ్, గోవర్దన్ రెడ్డి, కరుణాకర్ చారి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

ఈ సమావేశం అనంతరం షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్, గౌరవ అధ్యక్షుడిగా నాగని రామచంద్రయ్య ఎన్నికయ్యారు.

ఉపాధ్యక్షులుగా కడమంచి నర్సింలు, ఉప్పు శ్రీనివాస్, పోనమోని వెంకటేష్ యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా బర్క నరేందర్, ముక్కు లక్ష్మణ్, జానంపేట శివరాజ్ గౌడ్, కోశాధికారిగా పూర్ణచందర్ గుప్తా, ఈసీ సభ్యులుగా చిలకమర్రి అనిల్, రాజేష్, మధు, రాజేందర్, రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని, మండలంలోని ప్రతి జర్నలిస్టు సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.







# మిషన్ భగీరథ నీరే ఆరోగ్యానికి సురక్షితమైన నీరు

- **"ఆర్ఓ వాటర్ వద్దు... మిషన్ భగీరథ నీళ్లు ముద్దు" నినాదంతో ర్యాలీ**
- **నీటి నమూనాల పరీక్షల్లో మిషన్ భగీరథ నీరు నాణ్యమైనదని వెల్లడి**
- **జల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధీరజ్**

**పెద్దేముల్,జూలై 22 (ప్రజాక్షేత్రం):**

మిషన్ భగీరథ నీరే ఆరోగ్యానికి సురక్షితమైన నీరు అని తింసాన్ పల్లి గ్రామ సర్పంచ్ గుడిసె చంద్రకళ శ్రీనివాస్ అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జల మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామంలో బుధవారం జల సంరక్షణపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ధీరజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా "ఆర్ఓ వాటర్ వద్దు... మిషన్ భగీరథ నీళ్లు ముద్దు" అనే నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు తాగునీటి ప్రాముఖ్యత, నీటి సంరక్షణ అవసరంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో బోర్‌వాటర్, ఆర్ఓ వాటర్, మిషన్ భగీరథ నీటి నమూనాలను పరీక్షించారు.పరీక్షల్లో మిషన్ భగీరథ నీరు స్వచ్ఛంగా ఉండటంతో పాటు అవసరమైన ఖనిజ లవణాలు (మినరల్స్) సమృద్ధిగా ఉన్నట్లు వెల్లడైందని అధికారులు తెలిపారు.దీంతో గ్రామ ప్రజలు మిషన్ భగీరథ నీటిని, అవసరమైతే సమీప బోర్‌వాటర్‌ను వినియోగించాలని సూచించారు.ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ ధీరజ్ మాట్లాడుతూ..ప్రతి నీటి బొట్టును పొదుపుగా వినియోగించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు.వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న హర్ ఘర్ జల్ - జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తింసాన్ పల్లి గ్రామ సర్పంచ్ గుడిసె చంద్రకళ శ్రీనివాస్ మాట్లాడుతూ... తింసాన్ పల్లి గ్రామంలో తాగునీటి సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపార.నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, గ్రామాభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో గ్రామ ప్రజలతో జల సంరక్షణ ప్రతిజ్ఞ చేయించి అవగాహన కల్పించారు. అలాగే గ్రామ పారిశుధ్య కార్మికులు ఆనందం, నరేష్‌లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తింసాన్ పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు హానీఫ్,ఉపాధ్యక్షుడు పల్లె రవి,వార్డు సభ్యుడు జోగు కృష్ణ,ఫీల్డ్ అసిస్టెంట్ బంటు కృష్ణ,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధారం నాగేష్,గుడిసె శ్రీనివాస్,గుడిసె నర్సింహులు,పల్లె రాములు, అలీ,పురుషోత్తం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ రైతులకు చారిత్రాత్మక శుభవార్త

- **ఎకోపామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ స్థాపనకు భూ కేటాయింపు ఉత్తర్వులు అందజేత**

**వికారాబాద్ జులై 22 (ప్రజాక్షేత్రం):**




వికారాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి మరో కీలక మైలురాయి నమోదైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు మార్గం సుగమమైంది.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ,ఎకోపామ్ ఆయిల్ అండ్ ఫ్యాట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ పామ్ సంస్థకు వికారాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ స్థాపన కొరకు మల్టీ పర్పస్ ఇండస్ట్రియల్ పార్కు దుద్యాల మండలంలో 30 ఎకరాలలో కేటాయింపు ఉత్తర్వులను అధికారికంగా అందజేశారు. ఈ నిర్ణయం జిల్లాలోని ఆయిల్ పామ్ రైతులకు సుస్థిరమైన ఆదాయ వనరును అందించడంతో పాటు, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి కొత్త దిశను చూపనుంది.

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తూ నాణ్యమైన మొక్కలు, సబ్సిడీలు, సాంకేతిక సలహాలు మరియు ఇతర ప్రోత్సాహకాలను రైతులకు అందిస్తోంది. ఇప్పుడు జిల్లాలోనే ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కానుండటంతో రైతులు పండించే ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌లు సకాలంలో కొనుగోలు చేయబడటమే కాకుండా, రవాణా వ్యయం తగ్గి పంట నాణ్యత కాపాడబడుతుంది. అలాగే రైతులకు హామీ మార్కెట్, వేగవంతమైన కొనుగోలు ప్రక్రియ, సమయానికి చెల్లింపులు అందుబాటులోకి రానున్నాయి. ఆయిల్ పామ్ రైతులకు మరో ముఖ్యమైన ప్రయోజనం ఏమిటంటే, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల ఆయిల్ పామ్ ఫ్రెష్ ఫ్రూట్ బంచ్‌ల కు టన్నుకు కొనుగోలు ధరను నిర్ణయిస్తుంది. దీంతో రైతులకు హామీ ధర లభించి, మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల ప్రభావం తగ్గుతుంది. పంటకు స్థిరమైన మార్కెట్ లభించడంతో రైతులు ఆందోళన లేకుండా సాగు చేయగలుగుతారు. ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ జిల్లాలోనే ఏర్పాటు కావడంతో రవాణా ఖర్చులు తగ్గి, సకాలంలో కొనుగోలు మరియు వేగవంతమైన చెల్లింపులు జరగడం ద్వారా రైతుల ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉంది.

ఆయిల్ పామ్ ప్రపంచంలోనే అత్యధిక నూనె దిగుబడినిచ్చే వాణిజ్య పంటగా గుర్తింపు పొందింది. ఒకసారి నాటిన తరువాత అనేక సంవత్సరాల పాటు నిరంతర దిగుబడిని అందించే ఈ పంట రైతులకు స్థిరమైన, దీర్ఘకాలిక ఆదాయాన్ని అందిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, హామీ మార్కెట్, ప్రభుత్వం నిర్ణయించే కొనుగోలు ధర మరియు జిల్లాలోనే ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు వంటి అంశాలు వికారాబాద్ జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు మరింత ఊతమివ్వనున్నాయి. జిల్లాలోని రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలను వినియోగించుకొని ఆయిల్ పామ్ సాగును చేపట్టి ఈ చారిత్రాత్మక అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ విజ్ఞప్తి చేసింది. వికారాబాద్ జిల్లాను రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగులో అగ్రగామి జిల్లాగా తీర్చిదిద్దేందుకు శాఖ అన్ని విధాలుగా రైతులకు సహకారం అందిస్తుందని తెలిపింది.

# కరీంనగర్‌లో వరుస దోపిడీలు..!

- వృద్ధ దంపతులను కట్టేసి రూ.21 లక్షల నగదు, 66 తులాల బంగారం దోపిడీ
- పీఎంజే జ్యువెలరీ చోరీ మరువకముందే మరో బీభత్సం
- నగరంలో పెరుగుతున్న నేరాలపై ఆందోళన

**కరీంనగర్,జూలై 22 (ప్రజాక్షేత్రం):**

కరీంనగర్ నగరంలో వరుస దోపిడీ ఘటనలు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. పీఎంజే జ్యువెలరీలో జరిగిన భారీ చోరీ ఘటన ఇంకా మరువకముందే, భగత్‌నగర్‌లో అర్ధరాత్రి జరిగిన మరో దారుణ దోపిడీ నగరంలో భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. గుర్తు తెలియని ఎనిమిది మంది దుండగులు వృద్ధ దంపతులతో పాటు కుటుంబ సభ్యులను బంధించి, గంటన్నర పాటు ఇంట్లో బీభత్సం సృష్టించి రూ.21 లక్షల నగదు, 66 తులాల బంగారం, 10 తులాల వెండితో పాటు రెండు ద్విచక్ర వాహనాలను దోచుకెళ్లారు.

**గంటన్నర పాటు బందీలుగా కుటుంబం**

మంగళవారం అర్ధరాత్రి (జులై 21-22 మధ్య రాత్రి) ఈ ఘటన చోటుచేసుకుంది. ముఖాలకు ముసుగులు ధరించిన ఎనిమిది మంది దుండగులు ఇంట్లోకి చొరబడి డమ్మీ తుపాకులు, కత్తులతో కుటుంబ సభ్యులను బెదిరించారు. వృద్ధ దంపతులతో పాటు ఇంట్లో ఉన్న వారిని కట్టేసి, సుమారు గంటన్నర పాటు ఇంట్లోనే బీరువాలు, అల్మారాలు గాలించారు. బాధితుల మెడలోని బంగారు గొలుసులు, చేతి ఉంగరాలను కూడా లాక్కున్నట్లు సమాచారం. దుండగులు ఇంట్లో ఉన్న 66 తులాల బంగారం, 10 తులాల వెండి, రూ.21 లక్షల నగదును దోచుకుని, బయట పార్కింగ్‌లో ఉన్న రెండు బైకులను కూడా తీసుకెళ్లి పరారయ్యారు.

**పోలీసుల దర్యాప్తు.. సీసీటీవీల పరిశీలన**

సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించారు. క్లూస్ టీమ్, ఫోరెన్సిక్ సిబ్బంది పరిశీలనలు నిర్వహించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ దుండగుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



**కరీంనగర్‌లో ఏం జరుగుతోంది..?**

ఇటీవలే కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెలరీలో జరిగిన భారీ చోరీ నగరవ్యాప్తంగా సంచలనం రేపింది. ఆ ఘటనపై చర్చలు ఇంకా కొనసాగుతుండగానే, ఇప్పుడు భగత్‌నగర్‌లో ఏకంగా ఇంట్లోకి చొరబడి వృద్ధ దంపతులను బంధించి భారీ దోపిడీ జరగడం ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది.వరుసగా వెలుగుచూస్తున్న భారీ చోరీలు, దోపిడీలతో కరీంనగర్‌లో ఏం జరుగుతోంది? నగరంలో భద్రత ఎక్కడ?అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.రాత్రివేళల్లో పోలీసు గస్తీని మరింత కట్టుదిట్టం చేయాలని, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుని ప్రజల్లో భరోసా కల్పించాలని నగరవాసులు కోరుతున్నారు.ఈ ఘటనతో నగరంలో మరోసారి భద్రతా వ్యవస్థపై చర్చ మొదలైంది.



## రాహుల్ గాంధీ అరెస్టుపై కాంగ్రెస్ ఆందోళన

- వనపర్తిలో నిరసన
- మోదీ దిష్టిబొమ్మ దహనం

**వనపర్తి,జూలై 22 (ప్రజాక్షేత్రం):**

లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వనపర్తిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏఐసీసీ, టీపీసీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్‌లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

కేంద్ర ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపు ధోరణితో ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని వ్యవహరిస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న రాహుల్ గాంధీని భయపెట్టే ప్రయత్నంలో భాగంగానే ఈ చర్యలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం**

గాంధీచౌక్‌లో నిరసన కొనసాగుతుండగా, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజీవ్ చౌరస్తాలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తిరుపతయ్య,ప్రధాన కార్యదర్శి బ్రహ్మం చారి,మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కదిరే రాములు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, పెద్దమందడి మండలాధ్యక్షుడు వెంకటస్వామి,గోపాల్పేట మండలాధ్యక్షుడు నరహరి, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేపీతో పౌర ప్రాథమిక హక్కులకు భంగం: కెఎల్ఆర్

- రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్ట్ పై ఆగ్రహం
- యువత శాంతియుత నిరసనలకు కాంగ్రెస్ మద్దతు

**మహేశ్వరం జులై 22 (ప్రజాక్షేత్రం):**



ఢిల్లీలో నీట్ పేపర్ లీక్ పై శాంతియుత నిరసనలు చేపట్టిన యువతపై నిరంకుశంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించటంపై మండిపడ్డారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి.

యువత ప్రాథమిక హక్కులను అణిచివేసేందుకు బీజేపీ కేంద్ర సర్కార్, ప్రధాని మోడీ సర్కార్ కుట్రలు చేస్తుందని కే ఎల్ ఆర్ అన్నారు.

ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని విద్యార్థులు, యువత న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కిచ్చెన్న కోరారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సహా ప్రధాని నరేంద్రమోడీ రాజీనామా చేయాలని లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీస్ లాఠీలు ఝులిపించి... కేసులతో వారి భవిష్యత్ తో ఆటలు ఆడుకుంటుందని కేంద్రంపై కిచ్చెన్నగారు మండిపడ్డారు. బీజేపీ పక్షపాత దోరణి, జవాబుదారి తనాన్ని మరిచి మోడీ సర్కార్ వ్యవహరిస్తోందని కేఎల్ఆర్ ఆరోపించారు. మహేశ్వరం అసెంబ్లీ సహా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర వైఖరిని నిరసిస్తూ శాంతియుత ఆందోళనలకు దిగిన విషయాన్ని గుర్తు చేశారు.



## చలో లోక్ భవన్ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ శ్రేణులు.

**కూకట్పల్లి,జూలై 22(ప్రజాక్షేత్రం):**

విద్యార్థుల సమస్యలపై గళం విప్పుతూ ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం వద్ద శాంతియుత ధర్నా నిర్వహించిన ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు హైదరాబాద్‌లో నిర్వహించిన "చలో లోక్ భవన్" నిరసన కార్యక్రమం విజయవంతంగా జరిగింది.ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ నుండి లోక్ భవన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు,పలువురు ఎమ్మెల్యేలు,మాజీ ప్రజాప్రతినిధులు,టీపీసీసీ నాయకులు,అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ బండి రమేష్ సారథ్యంలో కూకట్పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ మరియు డివిజన్ అధ్యక్షులు ,యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ,మహిళా కాంగ్రెస్,సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న రాహుల్ గాంధీ ని అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు.విద్య,ఉపాధి, యువత భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను లేవనెత్తే ప్రతి గొంతును అణచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరమని విమర్శించారు.దేశంలోని విద్యార్థులు, యువతకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తుందని బండి రమేష్ స్పష్టం చేశారు.



## రాహుల్ ప్రియాంక గాంధీలా అరెస్టు ప్రజాస్వామ్యంపై దాడి: సమత ప్రకాష్

- రాహుల్, ప్రియాంక గాంధీల అరెస్టుపై సమత ప్రకాష్ ఆగ్రహం
- మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్

**మహేశ్వరం జులై 22 (ప్రజాక్షేత్రం):**



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ అరెస్టు ప్రజాస్వామ్య విగోలపై దాడి అని అన్నారు రాజకీయ కక్షసాధింపులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీక్ పై శాంతియుత నిరసనలు చేపట్టిన యువతపై నిరంకుశంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం పై సమత ప్రకాష్ మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో నిరసనలో తెలిపే హక్కు భారత రాజ్యాంగం కల్పించిందని విద్యార్థులు యువత న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సమత ప్రకాష్ అన్నారు విద్యార్థులపై పోలీసులు లాటి చార్జ్ చేయడంపై సమత ప్రకాష్ మండిపడుతూ కేంద్ర మంత్రి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళా విభాగం అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు



## ఆర్టీసీ షెటర్ అద్దె గడువును పొడగించాలి.

- అద్దె షట్టర్ బాధితుల ఆవేదన.

**శంషాబాద్ జులై22(ప్రజాక్షేత్రం):**

శంషాబాద్ గ్రేటర్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఉన్న షట్టర్ ల గడువు ముగియడంతో ఆర్టీసీ అధికారులు సెటాలకు నోటీసులు ఇచ్చి షట్టర్ ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో షట్టర్ యజమానులు మాట్లాడుతూ... కరోనాలో రెండు సంవత్సరాలు నష్టపోయామని మళ్లీ టెండర్ లో సంవత్సరం గడవు పెంచాలని వాపోయారు. టెండర్ వేసిన మాకే అవకాశం కల్పించాలని వారు ఆర్టీసీ అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో షాపుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్యమే ప్రాధాన్యం.

- వసతి గృహాలపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి
- గిరిజన సంక్షేమ హాస్టల్ తనిఖీ.
- డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఆదేశం

**వనపర్తి,జూలై 22 (ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.

బుధవారం రాంనగర్ కాలనీలోని కళాశాల విద్యార్థుల గిరిజన సంక్షేమ హాస్టల్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.

హాస్టల్‌లోని వంటగది, నిల్వ గదిని పరిశీలించిన కలెక్టర్ ఆహార పదార్థాల నిల్వ, పరిశుభ్రతను తనిఖీ చేశారు. అనంతరం హాస్టల్ ఆవరణ, మరుగుదొడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌలిక వసతులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని హాస్టల్‌లో ప్రతిరోజూ పారిశుధ్య చర్యలు చేపట్టాలని వార్డెన్‌ను ఆదేశించారు. హాస్టల్ సమీపంలోని నాలాలో చెత్త, పూడిక పేరుకుపోవడాన్ని గమనించిన కలెక్టర్ వెంటనే శుభ్రపరిచి డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. హాస్టల్ పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూడటంతో పాటు తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడిన కలెక్టర్ హాస్టల్‌లో అందుతున్న భోజనం, తాగునీరు, వసతి, ఇతర సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ తనిఖీలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి మధు, మున్సిపల్ కమిషనర్,ఇతర అధికారులు పాల్గొన్నారు.



## వలిగొండ లో బీజేపీ ధర్నా.

- కాంగ్రెస్ దిష్టిబొమ్మ దగ్ధం.

**వలిగొండ జులై 22(ప్రజాక్షేత్రం):**

ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా వలిగొండ మండల బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. రహదారిపై కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను తగలబెట్టారు.నాయకులు మాట్లాడుతూ ప్రధానిపై వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. విద్యార్థులను అడ్డుపెట్టుకుని వారి భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని,కాంగ్రెస్ పార్టీ వైఖరిని మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.




## కొత్వాల్ గూడ119 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా బొబ్బిలి చంద్రశేఖర్ ముదిరాజ్.

**శంషాబాద్ జులై 22 (ప్రజాక్షేత్రం):**



జీహెచ్ఎంసీ 119 కొత్వాల్‌గూడ డివిజన్ (శంషాబాద్ జోన్) కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నాపై విశ్వాసం ఉంచి ఈ గౌరవప్రదమైన బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి టిపిసిసి ఉపాధ్యక్షులు వేణు గౌడ్ కి, డిసిసి అధ్యక్షులు చెల్లా నరసింహారెడ్డి కి,కస్తూరి నరేందర్ ముదిరాజ్ కి అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఈ పదవి నాకు గౌరవంతో పాటు మరింత బాధ్యతను కూడా గుర్తు చేస్తుంది. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, ప్రజా సంక్షేమాన్ని నా ధ్యేయంగా భావించి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో, నిజాయితీగా, ప్రతి కార్యకర్తతో కలిసి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. నన్ను ఆశీర్వదించి, అభినందించిన ప్రతి నాయకుడికి,కార్యకర్తకు, మిత్రులకు,అభిమానులకు మరియు శ్రేయోభిలాషులందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

## ఎలాంటి అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదని ప్రకాష్ నగర్ కాలనీవాసులు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి ఫిర్యాదు

**శంషాబాద్ జులై22 (ప్రజాక్షేత్రం):**



శంషాబాద్ పట్టణం లోని ప్రకాష్ నగర్ కాలనీ మధ్యలో మహమ్మద్ షరీఫ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా మసీదును నిర్మించడం తగదని ఈరోజు జిల్లా కలెక్టర్. నారాయణరెడ్డి కి ఆ కాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు నర్ర పాండు నర్రగిరి మాట్లాడుతూ ప్రకాష్ నగర్ కాలనీలో ఎక్కువ మంది హిందువులు నివాసం ఉంటున్నారు అలాంటి కాలనీ దగ్గరలో మసీదును నిర్మించడం వల్ల రెండు మతాల మధ్య గొడవలు జరిగే అవకాశాలు ఉన్నందువల్ల తక్షణమే మసీదు నిర్మాణాన్ని ఆపేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు ఇప్పటికే అనేక సందర్భాలలో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకోకపోవడం వల్ల ఈరోజు కలెక్టర్ నారాయణ రెడ్డి కి కలిసి సమస్యను వివరించినట్టు నర్రగిరి తదితరులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్ర శ్రీను వాసులు నర రామారావు మక్కల చంద్రశేఖర్ మక్కల ప్రేమ్ కుమార్ మక్కల రాజు,మక్కల జలంధర్ తదిరదులు పాల్గొన్నారు

## జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**జనగాం జిల్లా,జూలై 22(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లాలో జాతీయ ఆహార భద్రత చట్టం అమలుపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్లో ప్రశ్నించారు. జిల్లాలో ఎంత మంది లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారో, అలాగే ఆహార ధాన్యాల కేటాయింపు మరియు ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బలోపేతానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ఎంపీ డా.కడియం కావ్య వివరాలు కోరారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ సహాయ మంత్రి శ్రీమతి నిముబెన్ జయంతీభాయ్ బంభానియా లిఖితపూర్వక వివరణ ఇచ్చారు. ప్రస్తుతం వరంగల్ జిల్లాలో 4,51,376 మంది లబ్ధిదారులు జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఉచిత ఆహార ధాన్యాలు పొందుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు గుర్తించిన లబ్ధిదారుల ఆధారంగా కేంద్రం నిర్దేశించిన పరిమితుల మేరకు ఆహార ధాన్యాల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద ప్రతి కుటుంబానికి నెలకు 35 కిలోల ఆహార ధాన్యాలు, ప్రాధాన్య కుటుంబాల (పీహెచ్‌హెచ్) కింద ప్రతి వ్యక్తికి నెలకు 5 కిలోల చొప్పున ఆహార ధాన్యాలు అందిస్తున్నట్లు వివరించారు. ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల ఆహార భద్రత అంశాలను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటున్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందాలనేదే తన లక్ష్యం అన్నారు. ఆహార ధాన్యాల కేటాయింపులో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని, భవిష్యత్తులో లబ్ధిదారుల సంఖ్య పెరిగితే తగిన విధంగా కేటాయింపులు పెంచేలా చర్యలు తీసుకోవా

## కార్మికులకు సేఫ్టీ సామాగ్రి ఇవ్వాలి

- **సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**మొయినాబాద్, జులై 22(ప్రజాక్షేత్రం):**

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు తక్షణమే అవసరమైన సామాగ్రిని అందించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ డిమాండ్ చేశారు. మొయినాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. కొనుగోలు చేసిన సబ్బులు, నూనెలు, గ్లౌజులు రెండు నెలలైనా పంపిణీ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. తక్షణమే ఐడీ కార్డులు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ అమలు చేయడంతో పాటు వర్షాకాలపు రైన్ కోట్లు అందించాలని, లేనిపక్షంలో విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్, రామచందర్, సుధాకర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఈసీఐఎల్ సీఎండీగా డాక్టర్ కోమల్ కపూర్

**కాప్రా, జూలై 22 (ప్రజా క్షేత్రం):**



కేంద్ర అణుశక్తి శాఖ ఆధ్వర్యంలోని షెడ్యూల్-'ఏ' మినీరత్న కేటగిరీ-1 ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) చైర్మన్-కమ్-మేనేజింగ్ డైరెక్టర్, డైరెక్టర్ (టెక్నికల్)గా డాక్టర్ కోమల్ కపూర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ (ఎన్ఎఫ్‌సీ) చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా కొనసాగుతున్న ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు.

1989లో బార్క్ ట్రైనింగ్ స్కూల్ 33వ బ్యాచ్ ద్వారా అణుశక్తి విభాగంలో చేరిన డాక్టర్ కపూర్, అనంతరం ఎన్ఎఫ్‌సీలో మూడు దశాబ్దాలకు పైగా వివిధ హోదాల్లో సేవలందించారు. ఐఐటీ ముంబై నుంచి మెటలర్జికల్ ఇంజినీరింగ్ అండ్ మెటీరియల్స్ సైన్స్‌లో డాక్టరేట్ పొందారు. హోమీ భాభా నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌లో అడ్జంక్ట్ ప్రొఫెసర్‌గా, హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుడిగా కూడా సేవలందిస్తున్నారు. అణు ఇంధన చక్రం, మెటీరియల్స్ రంగాల్లో విశేష నైపుణ్యం కలిగిన ఆయన నాయకత్వంలో అణు ఇంధన నాణ్యత, రియాక్టర్ల పనితీరు, రేడియోలాజికల్ భద్రతలో మెరుగుదల సాధించినట్లు ఈసీఐఎల్ తెలిపింది. రాజస్థాన్‌లోని కోటాలో కొత్త అణు ఇంధన ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు బాధ్యతలను కూడా ఆయన సమర్థంగా నిర్వహిస్తున్నారు. ఈ రంగంలో చేసిన విశిష్ట సేవలకు గాను కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రదానం చేసే ఎన్ఎండీ యంగ్ మెటలర్జిస్ట్ అవార్డుతో పాటు పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు అందుకున్నారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్లలో 100కు పైగా పరిశోధనా పత్రాలు ప్రచురించారు.

# చట్ట విరుద్ధంగా దళిత మైనార్టీ ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేయడం ఖండిస్తున్నాం.

- **కెవిపిఎస్, దళిత, ప్రజాసంఘాల డిమాండ్.**

**యాలాల జూలై 22 (ప్రజాక్షేత్రం):**

యాలాల పోలీస్ స్టేషన్ ఆవరణలో నిరసనగా బుధవారం కొడంగల్ నియోజకవర్గం లో సీఎం రేవంత్ పర్యటన సందర్భంగా జిల్లాలో ప్రజా సమస్యలపై శాంతియుతంగా వినతిపత్రం ఇవ్వడానికి వెళితే అక్రమంగా అరెస్టు చేయబడ్డ నాయకులు కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, తెలంగాణ మైనార్టీ హక్కుల పోరాట సంఘం ఎండి సాదిక్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చంద్రయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో ఉన్న ప్రధాన ప్రజా సమస్యల పరిష్కారం మరియు జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సీఎం ని కలవడానికి వెళితే అక్రమంగా అన్యాయంగా దౌర్జన్యంగా చట్ట వ్యతిరేకంగా అరెస్టు చేయడం ఇది చాలా అన్యాయం అని వాపోయారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు చట్టాన్ని ఉల్లంఘించి ప్రజల కోసం పోరాడే ప్రజాసంఘాల నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గం అన్నారు. వికారాబాద్ జిల్లా ప్రజల తరఫున జిల్లా అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, కార్మికుల హక్కుల పరిరక్షణ, గిరిజనుల అభ్యున్నతికి మరియు యువతకు ఉపాధి కల్పన కోసం డిమాండ్లు మీ దృష్టికి తీసుకు వస్తున్నాము.భూమిలేని పేదలకు భూమిని పంపిణీ చేసి, అసైన్మెంట్ కమిటీలను పునరుద్ధరించాలి. జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలి. తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో యధావిధిగా కొనసాగిస్తూ మరింత అభివృద్ధి చేయాలి. వికారాబాద్ జిల్లాకు ప్రత్యేక కార్మిక శాఖ కార్యాలయం ఏర్పాటు చేసి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారిని నియమించాలి. అటవీ హక్కుల చట్టం 2006 ప్రకారం అటవీ భూముల్లో సాగు చేసుకుంటున్నా గిరిజనులు, గిరిజన మిత్రులకు హక్కు పత్రాలు మంజూరు చేయాలి. కొడంగల్,



తాండూరు, పరిగి, వికారాబాద్, నియోజకవర్గాల్లో గ్రామీణ లింకు రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. చెంచు, గిరిజనులకు కేటాయించిన భూములను రక్షించి ఆక్రమణలను అరికట్టాలి. ధరణి మరియు భూ రికార్డుల సమస్యలను ప్రత్యేక డ్రైవ్ ద్వారా పరిష్కరించాలి. జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. ప్రైవేటు పాఠశాలల ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి తల్లిదండ్రులపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించాలి. ఎన్నికల హామీ మేరకు అర్హులైన దళిత కుటుంబాలకు రూ. 12 లక్షల దళిత బంధు అమలు చేయాలి. టి జి ఎస్ ఆర్ టి సి 2017 నుండి పేయి ఏరియాస్ మరియు 2021 పే ఏరియల్స్ రావాల్సి ఉంది కానీ ఇప్పటివరకు ప్రభుత్వం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుంది. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆర్టీసీలో పదవి విరమణ చెందిన ఉద్యోగులకు రావలసిన బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తక్షణ చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరారు.

## జూలై 24న రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలి

- **కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి.**

**శంషాబాద్ జులై22(ప్రజాక్షేత్రం):**

శంషాబాద్ మండలం కేంద్రంలో ఎస్ ఎఫ్ యు ఐ, ఎన్ ఎస్ యు ఐ, ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కె వై ప్రణయ్, రచమాల వర్ధన్ మాట్లాడుతూ, జూలై 24న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువత, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ, ఆ ఘటనలపై నిష్పాక్షికంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.దేశవ్యాప్తంగా పరీక్షల నిర్వహణలో వరుసగా జరుగుతున్న అవకతవకలకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన ఎన్‌టీఏ ఎన్ టి ఏను రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షల వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు.

అదేవిధంగా విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమైన వీబీఎస్ఏ వి బి ఎస్ ఏ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జూలై 24న జరిగే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని విద్యార్థులు, యువజనులు, ప్రజాస్వామ్యవాదులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రసాద్, తరుణ్,రుద్రాక్ష, శివ రాథోడ్,సమీర్,ఆన్సర్,సుశాంత్, దీక్షిత్,అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.






## జంతర్‌మంతర్ ఘటనపై నిరసన.. షాపూర్‌నగర్ వీధుల్లో సీపీఎం ర్యాలీ

- **నీట్ పేపర్ లీకేజీపై సీపీఎం నిరసన ర్యాలీ**
- **సోనం వాంగ్‌చుక్ విడుదల చేయాలి..కేంద్రాన్ని నిలదీసిన సీపీఎం**

**కుత్బుల్లాపూర్,జూలై 22 (ప్రజాక్షేత్రం):**

నీట్ పేపర్ లీకేజీ ఘటనపై దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న ఆందోళనలకు మద్దతుగా సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం షాపూర్‌నగర్ రైతు బజార్ నుంచి ఉషోదయ టవర్స్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిరసన చేపట్టిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడాన్ని ఖండిస్తూ, వారిపై నమోదు చేసిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ర్యాలీ అనంతరం సీపీఎం మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి అసలు బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పటిష్ఠం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులను అరెస్టు చేయడం, లాఠీచార్జ్ చేయడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించి వేధింపులు నిలిపివేయాలని కోరారు.

ఆమరణ దీక్ష చేపట్టిన సోనం వాంగ్‌చుక్ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను అణచివేసే చర్యలను విరమించుకుని, విద్యార్థుల భవిష్యత్తు పరిరక్షణకు కేంద్రం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పసుల అంజయ్య, ఈ.దేవదానం,కే.శ్రీను, మల్లారెడ్డి ,ఆంజనేయులు,దుర్గా నాయక్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

- **అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలి**
- **సర్ పై అలసత్వం వద్దు**
- **బిఎల్ఎ లు ఓటర్ల నమోదులో 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలి.**
- **ఎన్యూమరేషన్ ఫారాలను పూరించడంలో ఓటర్లకు సహాయాన్ని అందించాలి**
- **మంత్రి దామోదర్ రాజనర్సింహ బూత్ లెవెల్ ఏజెంట్స్ లకు పిలుపు**

**సంగారెడ్డి, జులై 22(ప్రజాక్షేత్రం):**



తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమాన్ని విజయవంతం పై ఆందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి, రాయికోడ్, ఆందోల్, పుల్కల్ , చౌటకూర్, రేగోడ్, రాయికోడ్ , వట్పల్లి, అల్లదుర్గ్, మండలాల BLA లు , మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులతో సంగారెడ్డి లోని తన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో వేగవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్స్ కు, సర్పంచ్ లు, ఇతర ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులకు అవగాహన కల్పించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేయరాదని BLA లకు మంత్రి సూచించారు. క్షేత్రస్థాయిలో బూతు లెవల్ ఏజెంట్లు (BLA) ఎదుర్కొన్న అనుభవాలను, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. బూతుల వారిగా ఎన్ని ఓట్లు నమోదు అయ్యాయి, నమోదు కాని ఓటర్లు వివరాలు వెంటనే సేకరించి వారి ఎన్యూమరేషన్ ఫారాలను అందించి ఓటరుగా నమోదు కు అవసరమైన సహాయం అందించాలని బిఎల్ఓ లకు మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచించారు. ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలన్నారు. అందుకు అవసరమైన అవగాహనను ఓటర్లకు కల్పించేలా బిఎల్ఓ లు కృషి చేయాలన్నారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో అలసత్వం లేకుండా బూత్ ల వారీగా రోజువారి లక్ష్యాలను నిర్దేశించుకోవాలన్నారు. ఓటర్ల తో సమన్వయ చేసుకొని గడువులోగా సర్ ప్రక్రియను పూర్తిచేసి ఎన్యూమరేషన్ ఫారాలను డిజిటలైజ్ కోసం బూత్ లెవెల్ అధికారులకు అందించాలన్నారు. బూతుల వారిగా సమన్వయం చేసుకొని కార్యకర్తలు, బిఎల్ఓ లు, ప్రజా ప్రతినిధులు సహకరించుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డాక్టర్స్ సెల్ చైర్మన్ డా. రాజీవ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, జోగిపేట మున్సిపాలిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఆందోల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్, బాలాజీ నరసింహులు, దుర్గారెడ్డి, దశరథ్, రమేష్ జోషి , శివరాజ్, శేషారెడ్డి, దిగంబర్ రావు, రమేష్ లు, మాజీ చైర్మన్ మల్లయ్య, కౌన్సిలర్స్ , ఇతర ప్రజా ప్రతినిధులు, సర్పంచ్ లు, ముఖ్య నాయకులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యానికి ఓటే బలం.. ఫారాలు పూర్తి చేయాలని పిలుపు

- **ఓటు హక్కు పరిరక్షణకు బీఆర్ఎస్ కసరత్తు**
- **ఎన్యూమరేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి.. వారాల వినోద్ కుమార్**

**కుత్బుల్లాపూర్,జూలై 22 (ప్రజాక్షేత్రం):**



సాయిబాబా నగర్ 292వ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వారాల వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ( ఎస్ఐఆర్ )పై బూత్ లెవెల్ ఏజెంట్లు ( బిఎల్ఏఎస్ )తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్యూమరేషన్ ప్రక్రియ చివరి దశకు చేరుకున్న నేపథ్యంలో అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మిస్ కాకుండా ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు చేరేలా చర్యలు తీసుకోవాలని బిఎల్ఎలకు సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, గడువు ముగిసేలోపు ప్రజలు తమ ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి సంబంధిత అధికారులకు సమర్పించేలా అవగాహన కల్పించాలని కోరారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయడంలో బిఎల్ఎలు కీలక పాత్ర పోషించాలని, ప్రజలకు అవసరమైన సహాయం అందించి అర్హులైన ప్రతి ఓటరికి న్యాయం జరిగేలా కృషి చేయాలని వారాల వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాజ్‌కుమార్ ముదిరాజ్,తారాసింగ్,బైరిష్ గౌడ్,గట్టు అశోక్,వేణు ముదిరాజ్, చిన్న వెంకటస్వామి, జనుముల ప్రభాకర్,కావలి రవి కిషోర్,సరిత,విద్య,రాము, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర విద్యాశాఖ మంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

- **చేవెళ్ల మండల కమిటీ పిలుపు**

**చేవెళ్ల, మొయినాబాద్, జులై 22(ప్రజాక్షేత్రం):**

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విద్యా విధానాలను నిరసిస్తూ, జూలై 24న నిర్వహిస్తున్న రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని చేవెళ్ల మండల కమిటీ నాయకులు ఎండీ. సమీరుద్దీన్ పిలుపునిచ్చారు. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను ఖండిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల కలయికతో ఈ బంద్‌కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమీరుద్దీన్ మాట్లాడుతూ.. విద్యార్థుల హక్కుల కోసం లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పోరాడుతున్నారని, ఆయనకు మద్దతుగా ఈ బంద్ చేపడుతున్నట్లు చెప్పారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, ఎన్టీఏ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై దౌర్జన్యానికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాంసన్, ఇర్ఫాన్, ఫర్హాద్, అల్తాఫ్, అర్షద్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.




## సంతల్లో మొబైల్ చోరీలు.. ఇద్దరు అరెస్ట్

**కీసర, జులై 22(ప్రజా క్షేత్రం):**

కూరగాయల మార్కెట్లు, వారపు సంతల్లో రద్దీని ఆసరాగా చేసుకుని మొబైల్ ఫోన్లు చోరీ చేస్తున్న ముఠాను మేడ్చల్-మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీసులు అరెస్టు చేశారు. నలుగురు సభ్యుల ఈ ముఠాలో భార్యాభర్తలు కూడా ఉండటం గమనార్హం. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా జరుగుతున్న మొబైల్ చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. ఇద్దరిని అరెస్టు చేయగా, మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. వారి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. అరెస్టయిన వారి నుంచి సుమారు రూ.18 లక్షల విలువైన 60 మొబైల్ ఫోన్లను స్వాధీనం



చేసుకున్నారు. రద్దీ ప్రాంతాల్లో జేబులు, బ్యాగుల్లోని విలువైన వస్తువుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. ఈ కేసు వివరాలను ఏసీపీ చక్రపాణి వెల్లడించారు.

## నీట్ ప్రశ్నపత్రం లీకుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

- **రాజ్యాంగ బద్దంగా పోరాటం చేస్తున్న వారి పైన లాఠీచార్జి చెయ్యడం తగదు**

ఢిల్లీ లో గత 20 రోజులకు పైన (నీట్) ప్రశ్న పత్రము లీకైన సందర్భంగా 20 మంది పై విద్యార్థులు చనిపోవడం జరిగింది. అందుకు గాను రాజ్యాంగ బద్దంగా దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చెయ్యాలని,మృతి చెందిన విద్యార్థుల కుటుంబానికి ఎక్సగ్రెసియా ప్రకటిచాలని, పర్యావరణ ఉద్యమకారుడు సోమన్ వాంగ్ చూక్ విద్యావంతులు,యువకులు, ఈమధ్యనే ఏర్పడిన అన్ని పార్టీలను ప్రశ్నిస్తున్నా కాక్రోజ్ జనతా పార్టీ నాయకులు అభిజిత్ మరియు వారి నాయకులు, పలు ప్రజా సంఘాలు దీనికి బాధ్యత వహించాలని కేంద్ర ప్రభుత్వం పైన ప్రజాస్వామ్యం బద్ధంగా పోరాటం చేస్తున్న వారిపైన, టియార్ గ్యాస్ బాంబులు, రబ్బర్ బులెట్స్, వాటర్ క్యాన్లను ఉపయోగించి లాఠీచార్జి చెయ్యడం ప్రజా స్వామ్యానికి చీకటి రోజు. అక్కడ జరిగిన పోరాటంలో అందరూ విద్యావంతులు, యూవకులు, మహిళలుపాల్గొన్నారుఅని చూడకుండ కర్కశంగా ఢిల్లీ పోలీసులు మరియు కేంద్రప్రభుత్వం ప్రవర్తించిన తీరును అంబేద్కర్ విజ్ఞాన వేదిక తరుపున తీవ్రంగా ఖండిస్తున్నాము. ఎంతో మంది జీవితాలతో ముడిపడిన నీట్ పరీక్షకు కేంద్రప్రభుత్వం బాధ్యత వహించాలని,దీని పైన కేంద్రప్రభుత్వం ఏర్పాటు చేసిన సీబీఐ కమిటీ రిపోర్ట్ బహిర్గతం చెయ్యాలని,దానికి పాల్పడినవారిని వెంటనే చట్టం ప్రకారం శిక్షించాలని, ధర్నాలో పాల్గొన్న యువకులను, మహిళలను,గోరాతి గోరంగా రక్తం వచ్చేవిధంగా కొట్టడం, జాతీయ జెండాను క్రిందవేసి కొట్టడం.బ్రిటీష్‌వారు వారి సైన్యంతో భారతీయులపైన చేసిన దాడిని మేము చదవడం జరిగింది కానీ చూడలేదు, కానీ అంతకన్నా గోరంగా మహిళలను కొట్టడం ప్రజాస్వామ్యానికి ఒక్క, మచ్చఅని, లాఠీచార్జిలో గాయపడినవారిని ప్రభుత్వం వెంటనే వైద్యం అందించాలని, వేరేవేరే రాష్ట్రాల నుండి వెళ్లిన వారిని వారి వారి ప్రాంతాలకు పంపేవిధంగా కేంద్రప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి.

భారత దేశంలో ధర్నాలు చెయ్యడం ఇది కొత్తకాదు గతంలో కొంత మంది కేంద్ర మంత్రులు వారి శాఖలో జరిగిన దానికి బాధ్యత వహించి రాజీనామాలు చేయడం జరిగింది, అప్పుడు కూడ భారత దేశంలో పలు సమస్యలపైన ఏ ప్రభుత్వం ఉన్న, ఏ పార్టీ ఉన్న గాని మాట్లాడుతున్న , పోరాటం చేస్తున్న వారిని హిందు వ్యతిరేక శక్తులుగా, క్రియేట్ చెయ్యడం మంచిది కాదని,వారు ఏ అంశం పైన పోరాటం చేస్తున్నారో, అందులో వాస్తవం ఉందా లేదా అని పార్టీలు, ప్రజాసంఘాలు ఆలోచించాలి, నీట్ పరీక్ష ఇరవై ఐదు లక్షల పై విద్యార్థుల భవిష్యత్తు పైన పోరాటం చేస్తున్న వారిని దేశ వ్యతిరేకులుగా చూడడం తగదు.కావున ప్రజల కోసం ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తున్న వారిని చూడకుండా ఆ సమస్యకు కులం, మతం, ప్రాతం, వర్గం ను అపాదించకుండ చూడాలి, అందుకు అ సమస్యలు పరిష్కరించబడే విధంగా చూడాలని కోరుతూ మంచనపల్లి శ్రీనివాస్,జాతీయ అంబేద్కర్ అవార్డ్, అంబేద్కర్ విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి వెల్లడించారు.



**ఏం రవీందర్**
**సీనియర్ జర్నలిస్ట్**
**7901503777**

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

- **అక్రెడిటేషన్లు, హెల్త్ కార్డులు, గ్రూప్ ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తాం**
- **టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా**

**షాబాద్, జూలై 22(ప్రజాక్షేత్రం):**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి చేస్తుందని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో టీయూడబ్ల్యూజే విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... సమాజ శ్రేయస్సు కోసం రాత్రింబవళ్లు శ్రమిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు కనీస సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

జర్నలిస్టుల ప్రధాన డిమాండ్లైన అర్హులైన ప్రతి ఒక్కరికీ అక్రెడిటేషన్ కార్డుల మంజూరు, కార్పొరేట్ వైద్యం అందేలా ఉచిత హెల్త్ కార్డుల పునరుద్ధరణ, కుటుంబాలకు భరోసానిచ్చే గ్రూప్ ఇన్సూరెన్స్(ప్రమాద బీమా)సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఈ డిమాండ్లు నెరవేరే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జర్నలిస్టులంతా విభేదాలు వీడి ఒకే తాటిపైకి వచ్చి యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎండీ సలీమ్ పాషా మాట్లాడుతూ.... మండల స్థాయి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ల సూచనల మేరకు ఈ నెల 20 నుండి జిల్లా వ్యాప్తంగా విస్తృత0గా పర్యటిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్నీ నియోజకవర్గ, మండల కమిటీలను ఈ సందర్భంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. జర్నలిస్టులపై ఎక్కడైనా దాడులు లేదా అక్రమ కేసులు నమోదైతే యూనియన్ తీవ్రంగా స్పందించి, లీగల్ సెల్



ద్వారా పూర్తి న్యాయ సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి నియోజకవర్గంలో జర్నలిస్టుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో చేవెళ్ల నియోజకవర్గంలో హెల్త్ క్యాంపు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కార్యదర్శులు దారుగుపల్లి సత్యనారాయణ, సూర్యనారాయణ, రమేష్,ఈసీ సభ్యులు ఇలియాజ్ షరీఫ్,చేవెళ్ల నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డిమోని యాదయ్య, షాబాద్ మండల మాజీ అధ్యక్షుడు పోనమోని రమేష్ యాదవ్, గోవర్ధన్ రెడ్డి, కరుణాకర్ చారి, మల్లేష్ తదితరులున్నారు.

**షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఎన్నిక**

నూతన అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్ షాబాద్ మండల టీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ మండల అధ్యక్షుడిగా దర్పల్లి రవీందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా ఏగూరి మల్లికార్జున్, గౌరవ అధ్యక్షుడిగా నాగని రామచంద్రయ్య, ఉపాధ్యక్షులుగా కడమంచి నర్సింలు, ఉప్పు శ్రీనివాస్, పోనమోని వెంకటేష్ యాదవ్, జాయింట్ సెక్రటరీలుగా బర్క నరేందర్, ముక్కు లక్ష్మణ్, జానంపేట శివరాజ్ గౌడ్, కోశాధికారిగా పూర్ణచందర్ గుప్తా, ఈసీ మెంబర్లుగా చిలకమర్రి అనిల్, రాజేష్, మధు, రాజేందర్, రవి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



## కేటీఆర్ జన్మదిన వేడుకలకు కార్యకర్తలు భారీగా తరలి రావాలి

- **బీఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాస్**
- **కేటీఆర్ బర్త్ డే సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**
- **బిఆర్ఎస్ నాయకులు తేల్ల రవికుమార్**

**కోటగిరి,జులై 22(ప్రజాక్షేత్రం):**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో బిఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నట్లు మాజీ వైస్ ఎంపీపీ వల్లేపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం కోటగిరి మండల కేంద్రంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మండల బిఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్ తెలిపారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కేటిఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ముందుగా కేక్ కటింగ్ చేసి అనంతరం స్వీట్ల పంపిణీ,మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని అన్నారు.కోటగిరి మండల పరిధిలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఆయా గ్రామాలలో కేటీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించి మండల కేంద్రానికి తరలి రావాలని పిలుపునిచ్చారు. అన్ని గ్రామాలలో కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరపాలని కోరారు. మండల కేంద్రంలో ఉదయం 10:30 ని.లకు జన్మదిన వేడుకలు ప్రారంభమవుతాయని, అన్నదాన కార్యక్రమంలో బిఆర్ ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు మోరే కిషన్, శంకర్ గౌడ్, కప్ప సంతోష్, నజీర్, అరవింద్, జలాల్, తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి నుండి శ్రీహరి కోటకు ..!

- **విక్రమ్ రాకెట్ సక్సెస్‌లో కోటగిరి వాసి కీలక పాత్ర**
- **విక్రమ్ ప్రయోగంలో కోటగిరి ఎలక్ట్రికల్ ఇంజినీర్ మహాజన్ అఖిల్ కృషి**

**కోటగిరి, జులై 22(ప్రజాక్షేత్రం):**




శ్రీహరి కోటలో విజయవంతంగా ప్రయోగించబడిన విక్రమ్ రాకెట్ విజయగాథలో నిజామాబాద్ జిల్లా కోటగిరి వాసి కీలక పాత్ర పోశించారు. ఇస్రో ప్రమేయం లేకుండా తొలి ప్రయత్నంలోనే కక్ష్యలోకి రాకెట్‌ను పంపిన తొలి భారత ప్రవేట్ సంస్థగా హైదరాబాద్ కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ చరిత్ర సృష్టించిన విషయం అందరికీ తెలిసిందే... ఈనెల 18న శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి ప్రయోగించబడిన విక్రమ్ రాకెట్ ప్రయోగంలో కోటగిరి మండల కేంద్రానికి చెందిన మహాజన్ అఖిల్ కీలక సేవలందించారు. కోటగిరి మండల కేంద్రానికి చెందిన మహాజన్ విఠల్ రమాదేవి దంపతుల పెద్ద కుమారుడైన అఖిల్ పాఠశాల విద్యాభ్యాసం బోధన్ లోని వంశీ స్కూల్‌లో చేశారు. ఇంటర్ బోధన్ లోని విజయసాయిలో పూర్తి చేసిన ఆయన ఇంజినీరింగ్(ఈఈఈ) ఆర్మూర్‌లోని క్షత్రియ ఇంజినీరింగ్ కాలేజ్‌లో చదివి ఎంటెక్ హైదరాబాద్ లోని తీగల కృష్ణారెడ్డి కాలేజ్‌లో పవర్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసిన ఈ యువ ఇంజినీర్ దాదాపూ ఏడేళ్లపాటు డీఆర్‌డీవో లో రీసెర్చ్ అసిస్టెంట్‌గా పనిచేసిన అనంతరం హైదరాబాద్ లోని స్కై రూట్ ఏరోస్పేస్ సంస్థలో ఇంజినీర్ గా విధుల్లో చేరారు. ఇస్రో ప్రమేయం లేకుండా నిర్వహించిన విక్రమ్ రాకెట్ ప్రయోగంలో కోటగిరికి చెందిన మహాజన్ అఖిల్ భాగమవ్వటంపై స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయి. విక్రమ్ రాకెట్ సక్సెస్ లో కీలక పాత్ర పోషించి కోటగిరి ఖ్యాతిని శ్రీహరి కోట వరకు తీసుకెళ్లిన మహాజన్ అఖిల్‌కు స్థానిక నాయకులు, ప్రజలు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా మహాజన్ అఖిల్ మాట్లాడుతూ... విక్రమ్ రాకెట్ విజయంలో భాగమై తన వంతు పాత్ర పోషించటం గర్వంగా ఉందని తన తండ్రి సహకారం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కోటగిరి ప్రజల దీవెనలతోనే తాను ఈ స్థాయికి చేరుకోగలిగానని చెప్పారు.

## జిపిఎస్ఏపీ ని వారంలోగా పూర్తి చేయాలి

- **కోటగిరి ఎంపీడీవో విష్ణు**
- **మండల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం**

**కోటగిరి, జులై 22(ప్రజాక్షేత్రం):**

జిపిఎస్ ఏపీని వారంలోగా పూర్తి చేయాలని కోటగిరి ఎంపీడీవో విష్ణు అధికారులను సూచించారు. మండల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో మండల అధికారులతో ఎంపీడీవో విష్ణు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో విష్ణు మాట్లాడుతూ.....వర్షాకాలంలో ప్రజలకు సంభవించే ఆరోగ్య సమస్యలు, మౌలిక అవసరాలు,అత్యవసర పరిస్థితుల దృష్ట్యా చేపట్టాల్సిన ముందస్తు జాగ్రత్తలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ వారం నాటికి జిపిఎస్ఏపీ ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో గంగాధర్, ఎంపీవో కే.చందర్, ఏపీవో గంగారం, ఎంఏఓ రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధన్ రాజ్, పిఆర్ ఏఈ నవదీష్ గౌడ్, విద్యుత్ ఏఈ బుచ్చి బాబు, ఆరోగ్య సూపర్వైజర్, అంగన్వాడి సూపర్వైజర్ కొమరవ్వ, మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

**కోటగిరి, జులై 22(ప్రజాక్షేత్రం):**

ఢిల్లీలో జరిగిన రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ కోటగిరి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నీట్ విద్యార్థులకు మద్దతుగా నిరసన తెలుపుతున్న రాహుల్ గాంధీని అరెస్టు చేయటం సిగ్గు చేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన రీతిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ గాయక్వాడ్ హన్మంతు, కోటగిరి సొసైటీ చైర్మన్ కూచి సిద్ధూ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, మాజీ ఎంపీపీ గంగాధర్ దేశాయ్, మాజీ ఎంపీటీసీ కొట్టం మనోహర్, మైనారిటీ యూత్ లీడర్ జుబేర్, మాజీ ఎంపీటీసీ విఠల్, జిల్లా మైనారిటీ నాయకులు వహీద్, స్థానిక నాయకులు అఫ్జల్ హుస్సేన్, ఖాదర్, అర్జున్, హైమద్, ఎడ్డెడి శంకర్, మల్లు గొంద తదితరులు పాల్గొన్నారు.



## రోడ్ల మరమ్మత్తులకు విధులు మంజూరు..

- **టేక్మాల్లో మంత్రి దామోదర్ చిత్రపటానికి క్షీరాభిషేకం..**

**టేక్మాల్, జూలై 22(ప్రజాక్షేత్రం):**

టేక్మాల్ మండలంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.100 కోట్ల భారీ నిధులను కేటాయించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహకు స్థానిక ప్రజలు, నాయకులు ఘనంగా కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి ప్రత్యేక చొరవతో మండలంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడనున్న నేపథ్యంలో. నేడు టేక్మాల్ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ దశాబ్దాలుగా అసంపూర్తిగా ఉన్న. దెబ్బతిన్న రోడ్లకు మోక్షం లభించిందని, ఈ నిధులు మండల సర్వతోముఖాభివృద్ధికి ఎంతో దోహదపడతాయని మండల పార్టీ అధ్యక్షుడు రమేష్ కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు సర్పంచులు ప్రజాప్రతినిధులు టేక్మాల్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్, భూమిరెడ్డి, తలారి అవినాష్, నవీన్, వినీత్ దేవ ప్రసాద్, సిద్దు.మాజీ ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి. ఆర్‌పి మెదక్ మల్లారెడ్డి, నాయకులు, షేక్ మజహర్, శ్రీధర్ చారి, సత్యం, యూసుఫ్ మాజీ సర్పంచులు బిక్షపతి, ఆకులపల్లి పాపయ్య, రవి గౌడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సేవాలా, సాయి శేషు, అవినాష్, ప్రవీణ్, రాజు, కాజా, రవి రెడ్డి, మానయ్య తదితరులున్నారు.



# కరీంనగర్ దోపిడీ కేసులో కీలక మలుపు

- **హుజురాబాద్‌లో దొంగల బైక్‌లు లభ్యం**
- **ముమ్మరంగా గాలిస్తున్న 11 ప్రత్యేక పోలీసు బృందాలు**

**కరీంనగర్, జూలై 22 (ప్రజాక్షేత్రం) :**



కరీంనగర్ నగరంలోని భగత్‌నగర్‌లో జరిగిన సంచలన దోపిడీ కేసు దర్యాప్తు కీలక మలుపు తిరిగింది. దోపిడీ అనంతరం అపహరించిన రెండు మోటార్‌సైకిళ్లు హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్‌పీ కాలువ సమీపంలో లభించడంతో పోలీసులు దర్యాప్తును మరింత వేగవంతం చేశారు. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా విస్తృత గాలింపు చర్యలు చేపట్టారు.

**భారీ దోపిడీ.. బైక్‌లతో పరార్**

బుధవారం తెల్లవారుజామున భగత్‌నగర్‌కు చెందిన అజ్మాత్ అలీ ఇంట్లోకి చొరబడిన ఐదుగురు దుండగులు బొమ్మ తుపాకులతో కుటుంబ సభ్యులను బెదిరించి ఒక గదిలో బంధించారు. అనంతరం రూ.15 లక్షల నగదు, 65 తులాల బంగారం, కిలో వెండిని దోచుకెళ్లారు. అక్కడితో ఆగకుండా ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న రెండు మోటార్‌సైకిళ్లను కూడా తీసుకుని పరారయ్యారు. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపగా, పోలీసులు వెంటనే ప్రత్యేక దర్యాప్తు ప్రారంభించారు.

**పెద్దపాపయ్యపల్లిలో లభించిన బైక్‌లు**

దర్యాప్తు కొనసాగుతుండగానే హుజురాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్‌పీ కాలువ వద్ద రెండు అనుమానాస్పద మోటార్‌సైకిళ్లు కనిపించాయి. వాటిని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఏసీపీ వాసంశెట్టి మాధవి, సీఐలు జి. కరుణాకర్, శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కరీంనగర్ నుంచి డీసీపీ వెంకటరమణ, సీఐ కోటేశ్వర్, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం బృందాలు అక్కడికి చేరుకుని ఆధారాలు సేకరించాయి.

**పోలీసుల ముందున్న పలు అనుమానాలు**

దొంగలు హుజురాబాద్ ప్రాంతానికి చెందిన వారేనా? లేక దర్యాప్తును తప్పుదారి పట్టించేందుకు ఉద్దేశపూర్వకంగానే బైక్‌లను అక్కడ వదిలేశారా? అనే కోణాల్లో పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. దోపిడీ తర్వాత దుండగులు ఏ మార్గంలో ప్రయాణించారు, ఎక్కడికి వెళ్లారు, వారికి స్థానికంగా ఎవరైనా సహకరించారా అనే అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టారు.

**సీసీ కెమెరాలే కీలకం**

దుండగుల కదలికలను గుర్తించేందుకు కరీంనగర్ నుంచి హుజురాబాద్ వరకు ఉన్న మానకొండూరు, శంకరపట్నం, హుజురాబాద్ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలోని సీసీ కెమెరాల దృశ్యాలను నిశితంగా పరిశీలిస్తున్నారు. అలాగే ఉప్పల్, జమ్మికుంట, బిజిగిరి షరీఫ్ రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్లలోని సీసీ ఫుటేజీలను కూడా విశ్లేషిస్తున్నారు. దొంగలు రైలు లేదా బస్సు ద్వారా తప్పించుకునే ప్రయత్నం చేశారా అనే కోణంలోనూ విచారణ కొనసాగుతోంది.

**11 ప్రత్యేక బృందాలతో వేట**

ఈ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పోలీస్ కమిషనర్ మహ్మద్ గౌస్ ఆలం మొత్తం 11 ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించారు. నగరంతో పాటు హుజురాబాద్, జమ్మికుంట, మానకొండూరు, శంకరపట్నం ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఇంటెలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్ అధికారులు కూడా దర్యాప్తులో భాగమై అన్ని కోణాల్లో సమాచారాన్ని సేకరిస్తున్నారు.

**త్వరలోనే ముఠా అరెస్టు..?**

దోపిడీ కేసులో కీలక ఆధారాలు లభించాయని, బైక్‌ల స్వాధీనం దర్యాప్తుకు కీలకంగా మారిందని పోలీసులు భావిస్తున్నారు. సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరా దృశ్యాలు, ఫోరెన్సిక్ వివరాల ఆధారంగా దోపిడీ ముఠాను త్వరలోనే గుర్తించి అరెస్టు చేస్తామని పోలీసు వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా దుండగుల కోసం ముమ్మర గాలింపు కొనసాగుతోంది.

# ప్రమాదకర భవనంలో వికారాబాద్ తహశీల్దార్ కార్యాలయం

**వికారాబాద్ జులై 22(ప్రజాక్షేత్రం):**




గ్రామాలలో ప్రమాదకరం గా ఉన్న పురాతన ఇండ్లను తీసివేయాలని , అందులో ఎవరు నివాసము ప్రజలు ఉండకూడదని ఆదేశాలు ఇస్తుంటారు మండల అధికారులు. కానీ అలాంటి ఆదేశాలు ఇచ్చే మండల అధికారులు ఉండే తాసిల్దార్ కార్యాలయం కూడా వందల సంవత్సరాలు దాటి పురాతనమైన భవనంతో ప్రమాదము అంచున ఉంది. అది ఎక్కడో కాదు వికారాబాద్ జిల్లా కేంద్రంలో వికారాబాద్ తాసిల్దార్ కార్యాలయం. అలాగే విధులు నిర్వహిస్తున్న అధికారులు. ఆ మండల పరిధిలో గల ప్రజలు ధ్రువపత్రాలకు కానీ భూ సమస్యల కొరకు గాని భూవి క్రయాలు కొనుగోలు కానీ మొదలగు సమస్యల గురించి పరిష్కారం కొరకు ప్రతిరోజు మండల కార్యాలయం కు వస్తుంటారు. ఈ పురాతన భవనం చూసి ప్రభుత్వం వెంటనే నూతన భవనం నిర్మించాలని మండల పరిధిలోని గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

# బ్యాటరీ పేలి బాలుడి దుర్మరణం

**కుమురం భీం ఆసిఫాబాద్ జులై 22(ప్రజాక్షేత్రం):**



ఆడుతూ పాడుతూ తిరగాల్సిన బాలుడు విధి ఆడిన నాటకానికి బలయ్యాడు. క్షణాల వ్యవధిలో జరిగిన అనూహ్య ప్రమాదం ఆ ఇంట్లో శోకాన్ని మిగిలించింది. బాలుడి చిలిపి చేష్టలు ప్రాణాల మీదికి తెచ్చి తల్లిదండ్రుల జీవితాల్లో చీకటి నింపిన హృదయ విదారక ఘటన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలంలోని గూడెం గ్రామంలో చోటుచేసుకుంది. గూడెం గ్రామానికి చెందిన నికాడి గణేష్ కుమారుడు లోకేష్(14) బుధవారం ఉదయం ఇంట్లో ఆడుకుంటున్నాడు. అక్కడ ఉన్న బ్యాటరీ ఆయన కంటపడింది. అది ఎంత ప్రమాదకరమైనదో తెలియని అతడు దానితో కలిపి కరెంట్ వైర్లతో ప్రయోగం చేస్తుండగా ప్రమాదవశాత్తు బ్యాటరీ భారీ శబ్దంతో పేలిపోయింది. లోకేష్ ముఖం, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. రక్తపు మడుగులో విలవిలలాడుతున్న బాలుడిని చూసి కుటుంబ సభ్యులు గుండెలు బాదుకుంటూ లబోదిబోమన్నారు. వెంటనే ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో పసిప్రాణం గాలిలో కలిసిపోయింది. తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు అక్కడున్న వారిని కలచివేసింది. బాలుడి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కౌటాల సీఐ సంతోష్, ఎస్ఐ కమలాకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం,రాజ్యాంగాన్ని రక్షిద్దాం..

- **కక్షపూరిత రాజకీయాలను తిప్పికొడదాం..**
- **లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ ల అక్రమ అరెస్టులకు నిరసనగా..**
- **మణుగూరు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో..**


**మణుగూరు.జూలై 22 (ప్రజాక్షేత్రం)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని అంబేద్కర్ సెంటర్ నందు ఏఐసీసీ ఆదేశాల మేరకు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (TPCC) అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి తోట దేవి ప్రసన్న,పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు,మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిరినాకి నవీన్, మణుగూరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుర్రం రవి అధ్యక్షతన నిర్వహించిన నీట్ పరీక్ష పేపర్ లీక్ చేయడం తో దేశ రాజధాని ఢిల్లీ లో జంతర మంతర వద్ద విద్యార్థులు చేపట్టిన నిరాహార దీక్ష మరియు ధర్నా లో భాగంగా బాధిత విద్యార్థుల తరపున సంఘీభావం వ్యక్త పరిచిన కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ని మరియు ఎంపీ ప్రియాంక గాంధీ ని అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని వ్యక్తం చేశారు లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాల తో అక్రమ అరెస్టులకు పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మణుగూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ, రాజకీయ ప్రత్యర్థుల గొంతు నొక్కే ప్రయత్నాలను దేశ ప్రజలు ఎప్పటికీ సహించరని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని, రాజకీయ కక్ష సాధింపులతో ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు.

రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య స్ఫూర్తిని దెబ్బతీసే కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ నియోజకవర్గ అధ్యక్షులు సూరపురెడ్డి తరుణ్ రెడ్డి,ఎన్ ఎస్ యూ ఐ సెక్రెటరి ఆరిఫ్ పాషా,మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రహీం భాష, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మణుగూరు ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ పొడుతూరి రవి, సర్పంచ్లు కలబోయిన మాధవ రావు, పూనెం రమేష్, మడకం రామకృష్ణ, జగిడి ప్రసాద్, పాల్వంచ రాములు ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, కొమరం మహేష్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# గీత కార్మికుల పెండింగ్ ఎక్స్గ్రేషియాలను వెంటనే విడుదల చేయాలి

- **జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్**

**సంస్థాన్ నారాయణపురం, జులై 22(ప్రజాక్షేత్రం):**

గీత కార్మికుల పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేషన్ వెంటనే విడుదల చేయాలని గీత పనివారాల సంఘం జిల్లా కార్యదర్శి పందుల యాదగిరి గౌడ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గౌడ సంఘం భవనంలో గీత కార్మికుల సంఘం మండల సమావేశాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాటి చెట్టు పై పడి మరణించిన లేదా శాశ్వత అంగవైకల్యం చెందిన గీత కార్మికుల కుటుంబాలను వీధిన పడకుండా ఎక్స్గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న ఎక్స్గ్రేయాలు చెల్లించకుండా తాత్సారం చేస్తుందని వెంటనే విడుదల చేసి ఆయా కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి రాకముందు గీత కార్మికులకు ఎన్నో హామీలు ఇచ్చిందని గీత కార్మికులకు మేసైడ్ వాహనాలు ఇస్తామని, వన పెంపకానికి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి ఇస్తామని, నీరా ప్రాజెక్టును పూర్తి చేస్తామని ఎక్స్గ్రేషియా చెల్లిస్తామని హామీ ఇచ్చిన ఏ ఒక్కటి అమలు నోచుకోలేదని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అనంతరం గీత పనివారాల సంఘం సభ్యత్వాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తండా యాదయ్య, జిల్లా నాయకులు సుర్వి నరసింహ, వీరమల్ల యాదయ్య, మండల నాయకులు పెద్దగోని విష్ణు, ఉడుగు భీమయ్య, సుర్వి యాదయ్య, సుర్వి జంగయ్య, పొట్ట నరసింహ, సుర్వి ముత్యాలు, వీరమల్ల స్వామి, ఐటి పాముల అంజయ్య, ఉయ్యాల సత్తయ్య, పాలకూర్ల జంగయ్య, వీరమల్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగిన అబ్బాస్ ఖాన్...!

- **పూడూరు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియామకం**

**వికారాబాద్ జులై 22(ప్రజాక్షేత్రం):**



కష్టపడ్డవానికి ఫలితం దక్కుతుంది... నిరీక్షణ వృధా కాదు... అనడానికి దో నిదర్శనం... పూడూరు మండలం కండ్లపల్లి గ్రామానికి చెందిన ఎండి అబ్బాస్ ఖాన్ 1994లో కాంగ్రెస్ పార్టీ తరపున రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. ఆనాడు జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. 2007 లో 32 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని నిర్ణయిస్తే కేవలం ఐదు గ్రామాల్లో మాత్రమే పార్టీ జెండా ఎగరవేసింది. మిగతా గ్రామాల్లో జెండా ఎగరవడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో తాను ముందుండి ప్రతి గ్రామంలో జెండా దిమ్మెల కట్టి జెండాను ఎగరవేశాను అని ఆయన తెలిపారు. అధికారం ఉన్న లేకున్నా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కలుపుకొని పోయి ప్రతి గ్రామంలో పార్టీ పటిష్టత కోసం నిరంతరం కృషి చేశాడు. అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ కోసం కష్టపడ్డ అబ్బాస్ ను గుర్తించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేడు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించారు. అంతేకాక తన సతీమణికి గౌషియా ఖాతూమ్ ను పూడూరు మండల పిఏసిఎస్ డైరెక్టర్గా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నత కోసిన కృషి చేశానని ఏనాడు కూడా పదవుల కోసం పాకులాడలేదని ఆయన చెప్పారు. అధికారంలో ఉన్న లేకున్నా పార్టీ అప్పగించిన ప్రతి బాధ్యతను తూచా తప్పకుండా పాటించానని అందులో భాగంగానే మండలం లోని గాను గ్రామంలో గాను సర్పంచ్ ఎంపీటీసీ ఎన్నికల్లో తన వంతు కృషి చేసి అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేశానని ఆయన తెలిపారు.. కండ్లపల్లి గ్రామంలో ఎన్నికల్లో సోమన్గుర్తి సునీత శ్రీనివాస్ బి ఫామ్, మన్నెగూడ గ్రామంలో లింగమ్మ బీఫామ్ ను తాను తీసుకొచ్చాను అని కొంతమంది వ్యతిరేకిచ్చిన బీఫామ్ తీసుకొచ్చి సునీతను గెలిపించానన్నారు. కొన్ని ఓట్లతో మన్నెగూడలో లింగమ్మ ఓడిపోయింది అన్నారు.36 ఏండ్లు కాంగ్రెస్ పార్టీ అభ్యున్నత కోసం కృషి చేస్తే ఈరోజు పార్టీ గుర్తించి మాకు పదవులు అప్పగించారన్నారు. తాను పార్టీకి ఏనాడు వ్యతిరేకంగా పనిచేయలేదు అన్నారు. సొంత నిధులతో కండ్లపల్లి గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అనేక సంక్షేమ కార్యక్రమాలు తాను చేపట్టానని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో మండల పెద్దల తో కలిసి గ్రామ గ్రామాల్లో తిరిగి మైనార్టీల అభ్యున్నతి కోసం తన వంతు పూర్తి చేస్తానన్నారు. కండపల్లి గ్రామానికి అధిక నిధులు తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆశీస్సులతో కృషి చేస్తున్నానని ఆయన వివరించారు. ప్రతి కార్యకర్తకు తాను అందుబాటులో ఉంటానని అండగా ఉంటానని అని తెలిపారు మారుతున్న కాలానికి అనుగుణంగా మనమంతా పార్టీ అభ్యున్నత కోసమే కృషి చేద్దామని ఆయన సూచించారు.


# ఎసిబి చిక్కిన అవినీతి "ముత్యం"

- **ఆదాయానికి మించిన ఆస్తుల ఆరోపణతో రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు**
- **కొత్తగూడ మీనాక్షి స్కైలాంజ్ తన నివాసంలో సోదాలు**

**హైదరాబాద్ జులై 22(ప్రజాక్షేత్రం):**

ఎసిబి వలకు మరో అవినీతి తిమింగలం చిక్కింది. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే ఆరోపణలతో టిజి రెడ్కో డిఇ ముత్యం వెంకట రమణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు. అంతకుముందు టిజి రెడ్కో డిఇ ఇంట్లో ఎసిబి అధికారులు బుధ వారం సోదాలు చేపట్టారు. మాదాపూర్‌లోని వెంకటరమణ ఇళ్లు సహ 15 ప్రాంతాల్లో 8 బృందాలతో ఎసిబి సోదాలు నిర్వహించింది. మాదాపూర్ లోని వెంకట రమణ ఇంటితో పాటు మరో 15 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. హైదరాబాద్ తో పాటు ఖమ్మంలోనూ ఎసిబి సోదాలు కొనసాగాయి. ఈ సోదాల్లో అధికారుల కళ్లు చెదిరేలా భారీ స్థాయిలో అక్రమ ఆస్తులు బయటపడ్డాయి. డిఇ ముత్యం వెంకటరమణ నివాసాల్లో పెద్ద మొత్తంలో నగదు, భారీగా బంగారం, వెండి ఆభరణాలు, డైమండ్స్, విలువైన కార్లు, బ్యాంకు లాకర్‌లో ఉన్న మొత్తాన్ని అధికారులు లెక్కించారు.

బహిరంగ మార్కెట్‌లో వందల కోట్ల రూపాయలు ఉండే అవకాశం ఉందని అవినీతి నిరోధక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సోదా లలో స్థిర, చరాస్తి పత్రాలు, నగదును స్వాధీనం చేసుకున్నారు. సోదాల్లో భాగంగా నాలుగు రెసిడెన్షియల్ ప్లాట్లు, జీ ప్లస్ 3 కమర్షియల్ భవనా లు, ఆంజనేయనగర్ మూసాపేటలో జీ ప్లస్ 5 కమర్షియల్ బిల్డింగ్, ఖానాపేట్, గుట్టల బేగంపేట్‌లో నగదు పత్రాలు, గోల్డ్ అండ్ డైమం డ్ జ్యువెలరీ, విలాసవంతమైన ఖరీదైన చేతి గడియారాలు, 20కి పైగా విదేశీ మద్యం బాటిళ్లు లభించాయి. స్వాధీనం చేసుకున్న వాచీల మార్కెట్ విలువను అధికారులు ఆన్‌లైన్ ద్వారా పరిశీలిస్తున్నారు. వీటి అసలు ధర, కొనుగోలు వివరాలపై కూడా విచారణ కొనసాగుతోంది. ఇంట్లో వ్యవ సాయ భూములు, ఓపెన్ ప్లాట్లు, ఇతర స్థిరాస్తులకు సంబంధించిన పలు డాక్యుమెంట్లను ఎసిబి అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటి వరకు గుర్తించిన పత్రాల ఆధారంగా భారీ మొత్తంలో ఆస్తులు ఉన్నట్లు అధికారులు ప్రాథమికంగా గుర్తించినట్లు సమాచారం.



వెంకట రమణ భార్య స్వప్న పేరుపై నిర్మాణంలో ఉన్న 10 ఫ్లాట్లను గుర్తించామని ఎసిబి అధికారులు వివరిం చారు. ఆంజనేయనగర్ మూసాపేటలో ఈ నిర్మా ణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆమె పేరుతో ఒక నిర్మాణ సంస్థతో పాటు ఎంఎస్ ప్రైడ్ అనే వాణిజ్య సంస్థలు ఉన్నట్లు, వాటికి ఆమె స్వయంగా డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నట్లు ఎసిబి గుర్తించింది. కియా, మహీంద్రా, బెలినో కంపెనీ లకు చెందిన ఫోర్ వీలర్ వాహనాలు గుర్తిం చారు. సాంకే తిక పరిజ్ఞానం ఉపయోగించి బ్యాంకు ఖాతాలు, భూ పత్రాలపై ఆరాతీశారు. డిఇ ఇంట్లో గుర్తించిన విలువైన ఫర్నీచర్,వస్తువులు విదేశాల నుంచి దిగుమతి చేసుకున్నట్లు భావిస్తున్నారు. ముత్యం వెంకట రమణ డిప్యూటేషన్‌పై రెడ్కోలో ఉన్నారని, ఆయనపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఎసిబి అధికారులు వెల్లడించారు. వెంకట రమణ గతంలోనూ ఎసిబికి చిక్కారు. 2019లో ముత్యం వెంకటరమణపై జరిగిన ఎసిబి ట్రాప్ కేసులో రూ.26 లక్షలు గుర్తించామని ఎసిబి అధికారులు వెల్లడించారు.

Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394